


# విజయభాను




విశాఖపట్నం, సోమవారం 27-11-2017 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 74 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి ఆత్మ

### ఉగ్రవాదంతో ప్రపంచానికే కాదు మానవత్వానికీ ముప్పే : మోదీ



న్యూఢిల్లీ : భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి ఆత్మలాంటిదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మన్‌కీ బాత్‌లో భాగంగా ప్రధాని పలు అంశాలపై మాట్లాడారు. ఇవాళ రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని మోదీ గుర్తు చేశారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకోవాల్సిన రోజు ఇది అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను మోదీ స్మరించుకున్నారు. కొన్ని రోజుల క్రితం వివిధ అంశాలపై కర్ణాటక నుంచి విద్యార్థులు లేఖలు పంపారు. విద్యార్థుల లేఖలు చూసి ఆనందం కలిగిందన్నారు మోదీ. ముంబై దాడుల ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి మోదీ నివాళులర్పించారు. 26/11 దాడుల్లో ప్రాణాలు కోల్పోయినవారికి అందరూ నివాళులర్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఉగ్రవాదం ప్రపంచానికి ముప్పుగా మారిందని మోదీ వ్యాఖ్యానించారు. 40 ఏళ్లుగా ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఉగ్రవాదుల చర్యలను కట్టడి చేసేందుకు భారత్ ఎప్పటికప్పుడూ అప్రమత్తమవుతుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈద్ మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా భారత ప్రజలందరికీ మోదీ శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త సాహబ్ పుట్టిన రోజు సందర్భంగా ఈ పండుగను ముస్లిం సోదరులు జరుపుకుంటారని చెప్పారు. భూసార పరీక్షలను రైతులు పాటించడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు మోదీ. భూసార పరీక్షలకు అనుగుణంగా పంటలు వేయడం వల్ల పంట దిగుబడి పెరుగుతందని పేర్కొనారు.

## తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక తెదేపా

### పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తెదేపా కేంద్ర కార్యాలయానికి శంకుస్థాపన



అమరావతి : తెలుగువారి ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. నా పార్టీ... నా రాష్ట్రం అన్న భావన ప్రతి ఒక్కరిలో ఇనుమడింపచాలని ఆకాంక్షించారు.

గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామం వద్ద తెదేపా కేంద్ర కార్యాలయానికి పార్టీ అధినేత చంద్రబాబు భూమి పూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకీ దక్కని గౌరవం టీడీపీకి దక్కిందన్నారు. తెలుగు వాళ్లు ఎక్కడున్నా.. వారి సంక్షేమం కోసం పార్టీ పని చేస్తుందని, సొంత ఇంటికి వస్తే తరువాయి 2లో

## చదువుల విప్లవం తీసుకువస్తా




కర్నూలు : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ వైఎస్ఆర్ సువర్ణ యుగం తీసుకు వస్తామని ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. పిల్లలు చదువుకుంటేనే జీవితాలు మారుతాయని, పిల్లలను బడికి పంపిస్తే ప్రతి తల్లికి రూ.15 వేలు ఇస్తానని, వైఎస్ఆర్‌ను గుర్తు తెచ్చేలా చదువుల విప్లవం తీసుకు వస్తానని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఫీజు రీయింబర్స్‌మెంటే కాకుండా స్కాలర్ షిప్‌లు కూడా రావడం లేదన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక... ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంత ఉన్నా తమ ప్రభుత్వం చదివిస్తుందన్నారు. అంతేకాకుండా మెస్ బోర్డింగ్ ఫీజులు కూడా చెల్లిస్తామని తెలిపారు.

ప్రజాసంకల్పయాత్రలో భాగంగా ఆయన ఆదివారం కోడుమూరు నియోజకవర్గం గోరంట్లలో బీసీ తరువాయి 2లో

## విరాట్ కోహ్లి డబుల్ సెంచరీ..

### టెస్టుల్లో ఐదో ద్విశతకం



*నాగ్‌పుర్: టీమిడింయా కెప్టెన్ విరాట్ కోహ్లి నాగ్‌పూర్ టెస్టులో డబుల్ సెంచరీ సాధించాడు. శ్రీలంక బౌలర్లను ఊచకోత కోసిన కోహ్లి.. 260 బంతుల్లో 200 పరుగులు పూర్తి చేశాడు. విరాట్ కోహ్లికి టెస్టుల్లో ఇది ఐదో డబుల్ సెంచరీ కావడం గమనార్హం. ఇప్పటి వరకూ బ్రియాన్ లారా మాత్రమే కెప్టెన్‌గా ఐదు డబుల్ సెంచరీలు* - వార్త 8లో...

## ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు



విజయవాడ: అసలే ఆదివారం.. ఆపై వరుస పెళ్లిళ్లు జరుగుతుండటంతో విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య అమాంతం పెరిగింది. భారీగా తరలివచ్చిన భక్తులతో ఇంద్రకీలాద్రి పరిసరాలు సందడిగా మారాయి. వాహనాలు ఎక్కువగా రావడంతో కొండపైన పార్కింగ్ ప్రాంతం నిండిపోయి మిగతా వాహనాలను పైకి అనుమతించలేదు. దీంతో ఘాట్‌రోడ్ గోపురం వద్ద ట్రాఫిక్ జామ్ అయింది. కొండపై స్థలాభావం దృష్ట్యా పరిమిత సంఖ్యలోనే వాహనాలను అనుమతిస్తున్నారు. ఎక్కువ సంఖ్యంలో వాహనాలు వచ్చినప్పుడు మాత్రం సమస్యలు తలెత్తుతున్నాయి.

## జయ వేలిముద్రల వ్యవహారం..

### ముగ్గురు ఎమ్మెల్యేలకు పదవీగండం?



చెన్నై : దివంగత ముఖ్యమంత్రి జయలలిత వేలిముద్రల కేసు తీర్పు పిటిషనర్‌కు మద్దతుగా వెలువరిస్తే అధికార అన్నాడీఎంకేకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు పదవి కోల్పోయే అవకాశముంది. అపోలో ఆస్పత్రిలో జయ చికిత్స పొందుతున్నప్పుడు తిరుప్పరం గుండ్రం, తంజావూర్, అరవకుర్చి అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగాయి. ఆ సమయంలో అన్నాడీఎంకే అభ్యర్థులు దాఖలు చేసిన బీ-ఫారంలపై పార్టీ అధినేత్రిగా జయ సంతకం చేయడానికి బదులుగా తన తరువాయి 2లో




### టేకిట్ ఈజీ



పిల్లల్ని డిజిటల్ స్కూల్‌కు తీసుకువెళ్లేందుకు రెడీ అవుతున్నారొదినా..!!

### ప్రపంచ పారిశ్రామివేత్తల సదస్సుకు

## భారీ బందోబస్తు



హైదరాబాద్ : ఈ నెల 28న హెచ్ఐసీసీ వేదికగా జరిగే ప్రపంచ పారిశ్రామికవేత్తల సదస్సు(జీఈఎస్)కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీజీపీ మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూతురు ఇవాంక ట్రంప్, ప్రధాని మోదీ 28న నగరానికి వస్తారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో 10,400 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఎస్పీజీ, అమెరికా భద్రతా సంస్థలతో సమన్వయంగా భద్రతను పర్యవేక్షిస్తున్నట్లు డీజీపీ పేర్కొన్నారు. డీజీపీ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా భద్రతా చర్యల పర్యవేక్షణ జరుగుతుందన్నారు. 28న ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్టుకు ఇవాంక చేరుకుంటారని తెలిపారు. జీఈఎస్ సదస్సు ముగిసిన అనంతరం 29న సాయంత్రం శంషాబాద్ తరువాయి 2లో

# ప్రపంచ రికార్డు సృష్టించిన ముంబై ఎయిర్‌పోర్టు




ముంబై: ముంబైలోని సహార్ ప్రాంతంలో ఉన్న ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయం శనివారం ప్రపంచ రికార్డు సృష్టించింది. శుక్రవారం రాత్రి నుంచి వరకు ఇలా 24 గంటల్లో ఒకే రన్ వే పై ఏకంగా 969 విమానాల (టేకాఫ్, ల్యాండింగ్) రద్దీని నియంత్రించి నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. అందుకు ప్రధాన కారణం ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) సిబ్బంది సమన్వయం, ఒక ప్రణాళిక బద్ధంగా పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందని ఎయిర్ పోర్టు అథారిటీ వర్గాలు తెలిపాయి. 2006 వరకు ముంబై విమానాశ్రయంలో గంటకు 30 విమానాల రాకపోకలు (టేకాఫ్, ల్యాండింగ్) ఏటీసీ సిబ్బంది నియంత్రించేవారు. ఆ తరువాత రెండేళ్లలో ప్రధాన రన్ వేలో మార్పులు, ఆధునిక రాడార్, ఇతర సాంకేతిక పరికరాలవల్ల ఈ సంఖ్య 52కు చేరింది. ఇదివరకు 24 గంటల్లో 852 విమనాలు రాకపోకలు సాగించినట్లు రికార్డులు ఉన్నాయి. ప్రతీరోజు రాకపోకలు సాగించే విమానాలకు తోడుగా ఎప్పుడైన అదనంగా విమానాల సంఖ్య పెరిగితే వాటిని నియంత్రించే సామర్థ్యం తమ సిబ్బందికి ఉందని ఏటీసీ జనరల్ మేనేజరు ఆర్.కే.సక్సేనా పేర్కొన్నారు. మొదలుకుని శనివారం రాత్రి వరకు ఇలా 24 గంటల్లో మొత్తం 969 విమానాలను నియంత్రించినట్లు ఆయన చెప్పారు. అయితే ఏ సమయంలో ఎక్కువ విమానాలు టేకప్, ల్యాండింగ్ అయ్యాయనేది చెప్పడం కష్టమని తెలిపారు. కాగా నిర్వాహణ పనుల కోసం ప్రతీరోజు రన్ వే ను ఒక గంటసేపు మూసి ఉంచాలనేది నియమాలున్నాయి. ఆ ప్రకారం 23 గంటల్లోనే 969 విమానాలను నియంత్రించి రికార్డు సృష్టించినట్లు స్పష్టమైతోందని ఆయన అన్నారు. ఇదిలాఉండగా ముంబై విమానాశ్రయంలో ప్రధాన రన్ వేపై ఏ380 లాంటి భారీ విమానాలు టేకాప్, ల్యాండింగ్ చేసే సామర్థ్యం ఉంది. దీంతో ఈ రన్ వే కు క్యాట్3 గ్రేడ్ లభించింది. సాధ్యమైనంత వరకు రన్ వే ను ఖాళీ చేస్తే వెనక వచ్చే విమానాలకు అవకాశం లభిస్తుంది. పూర్వం ఒక్కో విమానం ల్యాండింగ్ లేదా టేకప్ చేయడానానికి 60 సెకండ్లకు పైగా సమయం పట్టేది. ఇప్పుడు 4748 సెకండ్లు మాత్రమే సమయం పడుతుంది. దీంతో విమానాలు రన్ వే మీదుగా టేకప్ లేదా ల్యాండింగ్ ఎక్కువ సంఖ్యలో చేయడానికి వీలుపడుతుందని సక్సేనా అన్నారు.

# సీఎం కేసీఆర్‌కు స్టాలిన్ లేఖ



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు డీఎంకే వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్ అభినందనలు తెలిపారు. షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కులాల వారికి రిజర్వేషన్ అమలు పరిచే అధికారం రాష్ట్రాలకే ఇవ్వాలంటూ తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలోని జంతర్ మంతర్ లో తలపెట్టిన ధర్నాకు డీఎంకే మద్దతు ప్రకటించింది. ఈసందర్భంగా సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలుపుతూ ఆదివారం స్టాలిన్ ఒక లేఖ పంపారు.

# పురుగు మందులు నేలపాలు



రాయగడ : పంటకు పురుగులు ఆశించ కుండా ఉండేందుకు పిచికారీ చేయా ల్సిన అతి ఖరీదైన మందులు నేలపాలైన ఘటన జిల్లాలో సంచలనం కలిగించింది. ఇటీవల నకిలీ పురుగుల మందులు వాడడం వల్ల వరి చేలుకు దోమకాటు తెగులు, నల్లి పురుగు, కాండం తొలచే పురుగులు సోకడం.. రాష్ట్రం లోని పలుచోట్ల రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్రిమి సంహారక మందుల దుకాణాలపై దుకాణాలపై దాడులు నిర్వహిస్తోంది. అక్కడ సేకరించిన నమూనాలను ప్రయోగ శాలలకు పంపి దోషులుగా తేలితే చర్యలకు సిద్ధపడుతోంది. దీంతో నకిలీ మందులు విక్రయించే యజ మానులే వీటిని పారవేశారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాయగడ పట్టణానికి అయిదు కిలోమీటర్ల దూరంలో దుమ్మాగుడ-బడపత్తిగుడ మార్గం మధ్యలో నాగానవళి నది సమీపంలో లక్షలాది రూపాయలు విలువజేసే మందులను పార బోశారు. ఇది హైదరాబాదు, చెన్నైలలో తయారు చేసినట్లు వాటి ప్యాకింగ్‌లపై ముద్రించి ఉంది. స్థానికుల సమాచారం అందుకున్న సంబంధిత అధికారులు దర్యాప్తు చేపడుతున్నారు. వీటిని ఎవరు పారవేశారన్న విషయం తేలాల్సి ఉంది.

దర్యాప్తునకు ఆదేశించాం

దుమ్మాగుడ-బడపత్తిగుడ మార్గం మధ్యలో నాగావళి నది సమీపంలో లక్షలాది రూపాయలు విలువజేసే క్రిమి సంహారక మందులు పారబోసినట్లు తెలిసింది. అయితే జిల్లా వ్యవసాయశాఖ ఈ మందులను ఎవరికీ సరఫరా చేయలేదు.

వరి, పత్తి, మొక్కజొన్న, చోడి, పెసర, మినుములు, కంది పంటలకు వినియోగించే క్రిమి సంహారక మందులుగా గుర్తించాం. ఇవి చెన్నై హైదరాబాద్‌లలో తయారైనట్లు గుర్తిం చాం. క్షేత్రస్థాయి పరిశీలిన చేసేందుకు అధికారులను ఆదేశించాం. దర్యాప్తు చేసి కారకులపై చర్యలు తీసుకుంటాం.

# వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలి

## దక్షిణ మండల ఆర్డీసీకు భాజపా వినతి

బ్రహ్మపుర : కాపుకొచ్చిన వరి పంటలో కొంత పురుగు కాటుకు దెబ్బతినగా, మిగిలిన పంట ఇటీవల కురిసిన వర్షాలకు పాడైపోయి రైతులు అసహాయలుగా మారారని, గంజాం జిల్లాను సంపూర్ణంగా నష్టమైన జిల్లాగా ప్రకటించి, రైతులకు నష్టపరిహారం చెల్లించాలని భాజపా కోరింది. ఆ పార్టీ గంజాం జిల్లా అధ్యక్షుడు కన్హుచరణ పతి ఆధ్వర్యంలో పలువురు భాజపా నాయకులు సోమవారం దక్షిణ మండల ఆర్డీసీ కార్యాలయం ఎదుట ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వారు దక్షిణ మండల ఆర్టీసీ టి.ఆవొను కలిసి ఓ వినతిపత్రాన్ని అందజేశారు. భాజపా నిజ నిర్ధారణ బృందం జిల్లాలోని వివిధ సమితుల్లో ఆదివారం పర్యటించి, క్షేత్రస్థాయిలో పంట నష్టాలు పరిశీలించిందని, రైతులతో మాట్లాడి వివరాలు సేకరించిందని పతి ఆర్డీసీ ఆవొకు తెలిపారు. జిల్లాలో పంటనష్టంతోపాటు ఇటీవల కురిసిన వర్షాలకు పెరిగిన చలితో వందలాది పశువులు మృతిచెందినట్లు రైతులు తెలిపారన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోకుంటే ఆత్మహత్యలే శరణ్యమని వారు బావురు మంటున్నారన్నారు. జిల్లాలోని రైతులందరి వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలని, పంట నష్టంతో ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, ధాన్యానికి కనీస మద్దతు ధరతోపాటు ప్రభుత్వం క్వింటా లుకు రూ.500ల చొప్పున బోనస్ ఇవ్వాలని పతి డిమాండు చేశారు. మృతిచెందిన పశువులకు చెందిన యజమానులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. ఆర్డీసీను కలిసిన వారిలో భాజపా నాయకులు సుభాషిణి పట్నాయక్, ధరణీధర బెహరా, గోపీనాథ పండా, రాజేష్ కుమార్, సునీల్ కుమార్ సాహు, ప్రభాత్ కిరణ్ షడంగి, మనోజ్ పట్నాయక్ తది తరులున్నారు.

# క్రీడాకారుల్లో పోటీతత్వం రావాలి

బ్రహ్మపుర : జిల్లా పాఠశాలల బాల బాలికలు పలు క్రీడాపోటీల్లో అనుకున్నంత స్థాయిలో రాణించలేకపోతున్నారు. నిత్యం సాధన చేస్తున్నా తరచూ పోటీలు నిర్వహించకపోవడంతో పోటీతత్వం కొరవడుతోంది. జిల్లా పాఠశాలల వెయిట్‌లిఫ్టింగ్, ఖోఖో, కబడ్డీ, బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్ తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. వెయిట్‌లిఫ్టింగ్, ఖోఖో, కబడ్డీ లలో వివిధ పాఠ శాలల బాలబాలికలు రాష్ట్ర, జాతీయ పోటీల్లో నైపుణ్యం ప్రదర్శిస్తుండగా బాస్కెట్‌బాల్, వాలీబాల్, హ్యాండ్‌బాల్ ఆటల్లో రాణించలేక పోతున్నారు. నిత్య సాధన చేస్తూ, శిక్షకులు, సీనియర్ క్రీడాకారుల వద్ద శిక్షణ పొందుతున్న పాఠశాలల క్రీడాకారులకు ఎప్పటి కప్పుడు మ్యాచులు, పోటీలు నిర్వహిస్తుం డాలని క్రీడా నిర్వాహకులుఅభిప్రాయపడుతున్నారు. బాస్కెట్ బాల్ ఆటలో నిత్య సాధన చేస్తున్న జిల్లా పాఠ శాలల బాలబాలికల జట్లు ఇటీవల జరిగిన అంతర్‌జిల్లా బాస్కెట్‌బాల్ పోటీల్లో అనుకున్న ఫలితాలు సాధించలేకపోయారు.

# నీటి సమస్య పరిష్కరిస్తా: ఎమ్మెల్యే

తిరువళ్ళూరు : త్వరలో తిరుపార్‌కడల్ నీటి పథకాన్ని తీసుకొచ్చి తిరుత్తణి మంచినీటి సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే నరసింహన్ తెలిపారు. విలేకర్లతో మాట్లాడుతూ తిరుత్తణి సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి భక్తుల సంఖ్య పెరుగు తుందన్నారు. ఆధునిక సదుపాయాలతో కూడిన విశాలమైన బస్టాండు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందుకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో రూ. 15 కోట్లతో బస్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.106.58 కోట్లుతో పాలారు నది నుంచి తిరుపార్‌కడల్ తాగు నీటి పథకాన్ని సకాలంలో తీసుకొస్తానని పేర్కొన్నారు. అప్పటిలోపు 15 బోరు బావులతో నీటిసమస్య తీర్చుతామన్నారు. బాణావరం, పులివలం మీదుగా నీటిని తీసుకొచ్చి నీటిట్యాంకుల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు సంక్షేమ పథకాలు అన్ని అందజేయడం జరుగుందన్నారు.

# కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు 35 పతకాలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: వివిధ పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను గురువారం ఉదయం ప్రార్థన సమయంలో బెత్తగూడలోగల కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ ప్రీతీరాయ్, ఇతర సిబ్బంది అభినందించారు. వీరంతా నాలుగు రోజుల కిందట గోపాలపూర్‌లో జరిగిన కేంద్రీయ విద్యాలయాల క్లస్టర్‌స్థాయి మినీ క్రీడా పోటీలలో బహుమతులు పొందారు. ఈ పోటీలలో బ్రహ్మపుర, దిగపాహండి, గోపాలపూర్, ఇంజిలికాట్, చిలికా, బంజినగర్, పర్లాఖెముండి పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని ప్రిన్సిపల్ ప్రీతీరాయ్ 'న్యూస్‌టుడే'కు చెప్పారు. తమ పాఠశాల నుంచి పాల్గొన్న వారికి 35 బహుమతులు దక్కాయన్నారు. వాటిలో 27 వెండి, 8 కంచు పతకాలని, 44 మంది విద్యార్థులు ఈ పోటీలకు వెళ్లారని వివరించారు.

# రవాణా నిబంధనల ప్రచార వాహనం ప్రారంభం

వేలూరు : వేలూరు కలెక్టర్ల కార్యాలయ ప్రాంగణంలో రాణిపేట మండల రవాణా కార్యాలయం ఆధ్వర్యంలో రవాణా నిబంధనలపై అవగాహన కల్పించే ప్రచార వాహనాన్ని కలెక్టర్ల రామర్షీ శుక్రవారం ప్రారంభించారు. ఇందులో మండల రవాణా అధికారులు సురేష్, రామక ృష?ర్షీ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు శిక్షణ

వేలూరు : న్యాయమూర్తి పరీక్షలు రాయనున్న న్యాయ వాదులకు రెండు రోజులు శిక్షణ తరగతులు సత్తువాచ్చారిలోని జిల్లా లీగల్ ఎయ్డు కమిటీ ప్రాంగణంలో ప్రారం భమయ్యాయి. జనవరిలో జరగనున్న న్యాయమూర్తి పరీక్షలకు హాజరవుతున్న న్యాయవాదులకు జిల్లా ప్రత్యేక న్యాయమూర్తి ఆనంది ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నామన్నారు. కుంభకోణానికి చెందిన సీనియర్ల న్యాయవాది సుకుమారర్షీ వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. న్యాయమూర్తులు రాజు, దామోదరర్షీ, న్యాయవాదుల సంఘం నేత క ృష్ణర్షీ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన విద్యార్థుల ప్రదర్శన మేళా

జ్యోతినగర్: కేంద్రీయ విద్యాలయాల హైదరాబాద్ డివిజన్ స్థాయి కబ్, బుల్‌బుల్స్ ప్రదర్శన మేళా ఆదివారం మధ్యాహ్నం ముగిసింది. గత మూడు రోజులుగా డివిజన్ పరిధిలో 10 కేంద్రీయ విద్యాలయాల చిన్నారులు వివిధ ప్రదర్శనలు చేపట్టారు. మట్టిబొమ్మల తయారీ, చిత్రలేఖనం, చెట్లు ఎక్కడం, నృత్య ప్రదర్శన, తదితర పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో వోవరాల్ విజేతగా గోల్కొండ-1 చిన్నారులు గెలుపొందారు. రెండో స్థానంలో రామగుండం కేంద్రీయ విద్యాలయం నిలిచింది. విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు.

మొదటి పేజీ తరువాయి

# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక తెదేపా

ఎంత గౌరవం ఉంటుందో.. పార్టీ కార్యాలయంలో అంతే గౌరవం ఇవ్వాలన్నారు. స్వచ్ఛంధ కార్యక్రమాలు.. సేవా కార్యక్రమాలు నిర్వహించే ఏకైక పార్టీ తెదేపానే అని పేర్కొన్నారు. తెదేపా కార్యాలయంలో నిత్యం భోజన వసతి కల్పించడం ఆనవాయితీ అని, దీని కోసం ఫిక్స్ ఫండ్ ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీ కార్యాలయ నిర్మాణంలో కార్యకర్తల భాగస్వామ్యం ఉండాలన్నారు. పాత రోజుల్లోలాగా రాజకీయాలు చేయాలంటే కష్టమని, కొత్త విధానాలను అందిపుచ్చుకుంటూ వినూత్నంగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కార్యాలయాన్ని తొమ్మిది నెలల్లో పూర్తి చేస్తామ్ని చంద్రబాబు తెలిపారు. ఇక్కడే కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ మూల ఏం జరిగినా క్షణాల్లో తెలుసుకునే అవకాశం కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఏర్పడుతోందన్నారు.

చంద్రబాబు మూడు పూటల కష్టపడే నాయకుడు. కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేయించిన ఘనత ఆయ్నే దక్కుతుంది. తెలుగుదేశం పార్టీ గండిపేట స్కూల్లో పేద కార్యకర్తల పిల్లలను చదివిస్తూ ఆదుకుంటోంది. కార్యకర్తల సంక్షేమం కోసం ఈ స్థాయిలో కృషి చేసే పార్టీ దేశంలో మరో పార్టీ లేదు.

## ప్రపంచ పారిశ్రామివేత్తల సదస్సుకు భారీ బందోబస్తు

ఎయిర్‌పోర్టు నుంచి తిరిగి అమెరికాకు పయనమవుతారని డీజీపీ చెప్పారు. ఇక పారిశ్రామికవేత్తలు బస చేసే హోటళ్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. గోల్కొండ, ఫలక్‌నూమా వద్ద భద్రతపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని పేర్కొన్నారు. జీఈఎస్‌కు హాజరయ్యే పారిశ్రామికవేత్తలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని డీజీపీ మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు.

# చదువుల విప్లవం తీసుకువస్తా

సంఘం ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ... బీసీల ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం ఆనందంగా ఉంది. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా చంద్రబాబు నెరవేర్చలేదు. కురువలను బీసీల నుంచి ఎస్టీల్లో చేరుస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. వాల్మీకులు, బోయలను కూడా ఎస్టీలో చేరుస్తామని, రజకులను ఎస్సీలుగా గుర్తిస్తామని చంద్రబాబు చెప్పారు. ఆయన ఇప్పటివరకూ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. ఎన్నికల్లో హామీమిచ్చి మోసం చేయడం ధర్మమేనా?. ఎన్నికల ముందు కరెంటు బిల్లులు తగ్గిస్తామని చెప్పారు.


చంద్రబాబు సీఎం కాకముందు రేషన్ షాపుల్లో 9 రకాల వస్తువులు ఉండేవి. ఇప్పుడు రేషన్ షాపుల్లో బియ్యం తప్ప ఏమీ ఇవ్వడం లేదు. నాలుగేళ్లలో ఒక్క ఇల్లు అయినా చంద్రబాబు కట్టించారా?. జాబు రావాలంటే బాబు రావాలన్నారు. జాబు రాకపోతే నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. జాబులేదు, నిరుద్యోగ భృతి లేదు. బీసీల మీద నిజమైన ప్రేమ ఉన్న నాయకుడు వైఎస్ఆర్. వైఎస్ఆర్ హయాంలో బీసీల పిల్లలు ఉన్నత చదవులు చదవివారు. ఎన్నికలొస్తే బీసీలంటే చంద్రబాబు వల్లమాలిన ప్రేమ చూపిస్తారు. ఎన్నికల ముందు ఓ మాట, అయ్యాక మరో మాట మాట్లాడటం ఆయనకు అలవాటే. గొర్రె పిల్లలకు ఇన్సురెన్స్ఇస్తాను. చంద్రబాబు లాంటి వారి వల్ల రాజకీయ వ్యవస్థ విశ్వసనీయత కోల్పోయింది. రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలి. పాదయాత్రలో నా దృష్టికొచ్చే ప్రతి సమస్యను పరిష్కరిస్తా. రెండే రెండు పేజీల మేనిఫెస్టో తీసుకువస్తా. అందులోని ప్రతి అక్షరాన్ని తుచ తప్పకుండా అమలు చేస్తా. అని హామీ ఇచ్చారు.

# జయ వేలిముద్రల వ్యవహారం..

ఎడమచేతి బొటన వేలిముద్ర చేశారు.అయితే ఆ వేలిముద్ర జయ ప్రాణాలతో ఉన్నప్పుడు చేసినదిగా లేదని ఆరోపిస్తూ తిరుప్పరంగుండ్రంలో పోటీ చేసిన డీఎంకే అభ్యర్థి శరవణన్ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం విచారణకు స్వీకరించిన న్యాయస్థానం జయ వేలి ముద్రలను సమగ్రంగా అన్ని సాంకేతిక పద్దతులతో పరిశీలిం చాలని, ఆమె ఆధార్ కార్డును సమర్పించాలని కేంద్రప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే అక్రమార్జన కేసులో అరెస్టయి బెంగళూరులోని పరప్పన అగ్రహారం జైలుకు వెళ్లినప్పుడు జయ వేలిముద్రలు నమోదు చేసి ఉంటారని, సంబంధిత పత్రాలతో సహా ఆ జైలు సూపరింటెండెంట్ వచ్చే డిసెంబర్ 8న జరిగే విచారణకు నేరుగా హాజరు కావాలని హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

కాగా, జయ మరణంపై రిటైర్డ్ జడ్జి ఆరుముగస్వామి చేపట్టిన విచారణకు హాజరైన డాక్టర్ శరవణన్ జయ వేలిముద్రల నమోదుపై అనుమానం వ్యక్తం చేశారు. దీనితో జయ వేలిముద్రలను చెన్నై డీజీపీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. వేలిముద్రల పరీక్షల అనంతరం వెలువడే ఫలితాలను బట్టి ఆ ముగ్గురు ఎమ్మెల్యేల భవితవ్యం తేలనుంది.

# స్త్రీని పూజించే చోటు అభివృద్ధి సాధిస్తుంది



షాబాద్ : స్త్రీ అత్యంత శక్తిమంతురాలు. స్త్రీలు ఎక్కడైతే పూజింపబడతారో అక్కడ దేవతలు పూల వర్షం కురిపిస్తారని ఆ ప్రాంతం అభి వృద్ధి సాధిస్తుందని భగవాన్ శ్రీ రామదూత స్వామి తెలిపారు. షాబాద్ మండలం లోని హైతా బాద్ గ్రామంలోని రామదూత స్వామి దివ్వ దామంలో సుబ్రహ్మమణ్య షష్టి సంద ర్భంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి అభిషేకం, సువర్ణ లక్ష్మీ వ్రతం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు.

దంపతుల చేత వ్రతం చేయించారు. స్త్రీలు దేవతలతో సమానమని వారి పట్ల ప్రతి ఒక్కరు గౌరవంగా ఉండాలన్నారు. స్త్రీ శక్తి తత్వాన్ని చెబుతూ అనుసూయ వృత్తాంతాన్ని వివరించారు. మనిషి గమనంలో పంచభూతాలు కీలభూమిక పోషిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు గంటా శ్రీనివాసరావు, ప్రత్తిపాటి పుల్లారావు, ఒడిశా హైకోర్టు న్యాయమూర్తి ఎస్.కె.మిశ్రా, ఒడిశా లోక్‌సభ సభ్యులు రవీంద్రకుమార్ జెయన్నా తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నిర్మల్ : జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర అటవీశాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక మయూరిఇన్ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఉమ్మడి జిల్లా జర్నలిస్టుల శిక్షణ తరగతులను ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణతో కలిసి ప్రారంభించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం జర్న లిస్టుల సంక్షేమానికి రూ. వంద కోట్ల నిధి కేటాయించిందని చెప్పారు. మూడేళ్లలో సంక్షేమ నిధి నుంచి రూ. 30 కోట్లు విడుదల చేశార న్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారని పేర్కొ న్నారు. ఉద్యమంలో ప్రజలను భాగస్వాములను చేయడంలో ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులతో సమానంలో జర్నలిస్టులను ఆరోగ్యకార్డులు అందజేశామన్నారు. రాష్ట్రంలో 17 వేల మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేశామన్నారు. జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి 101 మంది కుటుంబాలకు రూ.లక్ష చొప్పున అందించామని, ఒక్కో కుటుంబానికి ప్రతి నెలా రూ.3 వేల పెన్షన్‌ను ఐదు సంవత్సరాలు అందజేస్తామని చెప్పారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబంలోని పిల్లలకు ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు ట్యూషన్ ఫీజు కింద నెలకు రూ. వెయ్యి చెల్లిస్తున్నామన్నారు. అనారోగ్య కారణంగా పనిచేయని 33 జర్నలిస్టులకు ఒక్కొక్కరికీ రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిం చామన్నారు. ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో వెల్‌నెస్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. జర్నలిస్టులకు రెండు పడకగదుల ఇళ్లు నిర్మించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల కృషి ఎంతో ఉందన్నారు. ఉద్య మంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్నారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో 12 వేల అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తే తెలంగాణ రాష్ట్రంలో 17,900 మంది అక్రిడిటేషన్లు మంజూరు చేశామన్నారు. ఈసారి డెస్క్ జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్లు ఇచ్చామన్నారు.

# డిసెంబర్ 9న ఏయూ పూర్వవిద్యార్థుల సమావేశం

**- హాజరుకానున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**
**- వివరాలు వెల్లడించిన హెచ్ఆర్‌డి మంత్రి గంటా శ్రీనివాసరావు**





ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థుల సమావేశాన్ని డిసెంబర్ 9వతేదీన నిర్వహిస్తున్నట్లు హెచ్ఆర్‌డి మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం మద్యాహ్నం ఏయూ సెనేట్ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. డిసెంబర్ 9వ తేదీన ఉదయం 6 గంటలకు బీచ్‌రోడ్డులో వాకథాన్‌ను నిర్వహిస్తామన్నారు. దీనిలో ఉపరాష్ట్రపతి ఎం.వెకయ్యనాయుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం పాల్గొంటారన్నారు. వైఎంసిఏ వద్ద ముగింపు సమావేశం నిర్వహిస్తామన్నారు.ఉదయం 9.30 గంటలకు బీచ్‌రోడ్డులో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఏయూ కన్వెన్షన్ సెంటర్‌ను ఉపరాష్ట్రపతి ప్రారంభిస్తారన్నారు. ఉదయం 10 గంటల నుంచి ప్రతీ విభాగంలో పూర్వవిద్యార్థులతో సమావేశాలు ఆత్మీయ కళయికలు జరుగుతాయన్నారు.మద్యాహ్నం 4 గంటలకు ఉపరాష్ట్రపతి తాను చదువుకున్న అంబేద్కర్ న్యాయ కళాశాను సందర్శిస్తారు. అనంతరం ఇంజనీరింగ్ కళాశాలలో సీమెన్స్ సెంటర్, ఇంజనీరింగ్ కళాశాల క్యాంటీన్‌లకు శంకుస్థాపన చేస్తారన్నారు. జిఎంఆర్‌స్మార్ట్ కాన్ఫరెన్స్ హాల్‌ను ఉపరాష్ట్రపతి ప్రారంభిస్తారన్నారు.బీచ్‌రోడ్డులోని కన్వెన్షన్ సెంటర్‌లో సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి తదితరులు పాల్గొంటారన్నారు. పూర్వవిద్యార్థుల సమావేశాన్ని పురస్కరించుకుని ఏయూ భవనాలను, పరిసరాలను సుందరీకరిస్తామన్నారు. ఇప్పటికే 80 వేలమంది వివవాలు సేకరించామని, డిసెంబర్ నాటికి వీటిని లక్షకు పెంచుతామన్నారు.ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం అద్యక్షుడు గ్రంధి మల్లికార్జున రావు మాట్లాడుతూ స్వర్ణోత్సవాలు నిర్వహణకు చేరువవుతున్న వర్సిటీని అంతర్జాతీయంగా తీర్చిదిద్దడం తమ లక్ష్యమన్నారు. పూర్వ విద్యార్థులను, పరిశ్రమలను అనుసంధానిస్తామన్నారు. వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు మాట్లాడుతూ పూర్వవిద్యార్థులంతా సంఘంలో సభ్యులుగా చేరాలన్నారు. కార్యక్రమంలో ఎంపీ కె.హరి బాబు, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, పూర్వవిద్యార్థుల సంఘం కార్యవర్గ సభ్యులు మోహన వెంకటరామ్, కుమార్ రాజ, చంద్రశేఖర్, విజయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థుల సంఘం లోగో, ట్యాగ్ లైన్ 'టుగెదర్ ఫర్ ఫ్యూచర్'ను మంత్రి గంటా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం బీచ్ రోడ్డులోని కన్వెన్షన్ సెంటర్‌ను మంత్రి గంటా శ్రీనివాసరావు తదితరులు సందర్శించి, పనుల ప్రగతిని పరిశీలిచారు.





## వర్సిటీలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహణ



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వీసీ జి.నాగేశ్వర రావు.

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం న్యాయ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు న్యాయకళాశాల వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. దేశం ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగం ప్రజలకు సమా నత్వాన్ని, సమాన అవకాశాలను అందించడానికి ఉపకరించిందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డి.సూర్యప్రకాశ రావు విభాగ ఆచార్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టరుకు వినతుల వెల్లువ



దేవరాపల్లి : దేవరాపల్లి లో శనివారం పర్యటించిన కలెక్టరు ప్రవీణ్ కుమార్ కు సమస్యలతో కూడిన వినతులు ఎక్కువైయ్యాయి .మండలంలో ని వెంకటరాజపురం ,వాకపల్లి పంచాయితీలో చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని లోకుసత్తా జిల్లా కార్యదర్శి లెక్కలు శ్రీనివాసరావు కలెక్టరు కు పిర్యాదు చేశారు .దీనిపై స్పందించిన అయన వేంటనే చర్యలు తీసుకోవాలని పక్కనే ఉన్న తాసీల్ధార్ నాగరాజును ఆదేశించారు .దీనితో పాటు మిగిలిన సమస్యలపై కలెక్టరు సానుకూలంగా స్పందించారు.

## రేషన్ డిపోపై విజిలెన్స్ దాడి

### 300 బస్తాలు బియ్యం స్వాధీనం



పెందుర్తి : రేషన్ డిపోలో ఆక్రమంగా పౌరసరఫరా బియ్యం నిల్వ ఉన్నట్లు విజిలేన్సు అధికారులకు సమాచారం రావడంతో అధికారులు డిపోపై దాడులు చేశారు. ఈ సంఘటన విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, లక్ష్మీపురం గ్రామంలో జరిగింది.

లక్ష్మీపురం గ్రామంలో ఉన్న రేషన్ డిపోలోఅధికంగా బియ్యం నిల్ల ఉన్నట్లు సమాచారం అందుకున్న విజి లెన్స్ అధికారులు ఈ డిపోను సందర్శించారు. తనిఖిలు చేయ్యగా అధికంగా బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఈ బియ్యన్ని సివిల్ సప్లయి సిబ్బందికి విజిలేన్సు అధికారులు అప్పగించి రేషన్ డిపో డిలరుపై కేసు నమోదు చేశారు.


**సివిల్ సప్లయి గొడౌన్ ఇన్‌చార్జీ రమణ వివరణ ...**

సివిల్ సప్లయి గొడౌను నుంచి ఒకే లారీలో లక్ష్మీపురం డిపోకు 135, ఆ పక్కానే ఉన్న చీమాలాపల్లి డిపోకు 110 బియ్యం బస్తాలు పంపించడం జరిగిందిన్నారు. అయితే చీమాలా పల్లి డిపోలో దించవలసిన 110 భియ్యం బస్తాలను మా కళాసీలు పోరపాటునా లక్ష్మీపురం డిపోలో దించేసారన్నారు. ఈ విషయం కళాసీలు నాకు చెప్పేసరికి అప్పటికే చీకటి పడిపోవడం, కళాసీలు వాళ్ల ఇళ్లలకు వేళ్లిపోయరన్నారు. ఈ లోగానే విజిలేన్సు అధికారులు ఈ డిపోను తనిఖీ చేసారన్నారు. మేము విజిలేన్సు అధికారులను కలిసి జరిగిన పోరపాటును వివరించామన్నారు. ఈ భియ్యం ఆక్రమంగా నిల్వ చేసిన భియ్యం కాదని గొడౌను ఇన్‌చార్జీ రమణ, లక్ష్మీపురం డిలరు మళ్ల తారకేశ్వరి భర్త శ్రీను చెప్పారు.

# క్రీడాస్ఫూర్తిని రగిల్చిన నిడ్జాం

### ఘనంగా ముగిసిన నిడ్జాం క్రీడలు





విశాఖపట్నం: 15వ జాతీయ అంతర్ జిల్లా జూనియర్ అథ్లటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం పోర్టు స్టేడియంలో ఘనంగా ముగిశాయి. ఈ నెల 24న ప్రారంభమైన ఈ క్రీడలకు 400 జిల్లాల నుండి 5000 క్రీడాకారులు హాజరైనారు. క్రీడలలో గెలుపొందిన వారికి సంయుక్త కలెక్టర్-2 డా.ఎ.సిరి, జిల్లా పరిషత్ సిఇవో జయప్రకాష్ నారాయణన్, జిల్లా విద్యాశాఖాధికారి జి.నాగమణి, ఉప విద్యాశాఖాధికారి రేణుక, అథ్లటిక్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ నాగేశ్వరరావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జూన్ గాలియెట్ తదితరులు విజేతలకు పతకాలను, నగదు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు సంయుక్త కలెక్టర్ డా.సిరి మాట్లాడుతూ మూడు రోజుల పాటు ఎంతో క్రమశిక్షణను పాటిస్తూ ఈ క్రీడలను విజయవంతం చేసిన క్రీడాకారులకు, వారి కోర్‌లకు, పిఇటిలకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. మూడురోజుల పాటు క్రీడలను నిర్వహించుటలో ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లను గావించి, రాత్రీ పగలూ పనిచేసిన అధికార యంత్రాంగానికి ధన్యవాదాలను తెలియజేశారు. క్రీడలలో ఓడిన వారు నిరాశ చెందకుండా మరింత ఉత్తేజంతో తర్వాత రానున్న క్రీడల కోసం తయారు కావాలని అన్నారు.

అథ్లటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అడిల్ సుమరివాలా, సెక్రటరీ సి.కె.వల్సన్, ఇతర రాజవేలు, నితిన్ ప్రతినిధులు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జూన్ గాలియెట్ తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి.





### ఘనంగా ప్రారంభమైన ఏపి గురుకుల పాఠశాలల

# గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్



భీమునిపట్నం : భీమిలి లో గల ఆంధ్రప్రదేశ్ బాలికల గురుకుల పాటశాలల 8 వ ఆంధ్రా గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌ను మంత్రి గంటా.శ్రీనివాసరావు క్రిడాజ్యోతి ని వెలిగించి అనతరం పావురాన్ని ఎగురవేసి పోటీలను ప్రారబించారు. ఈ పోటీలకు ఎని మిది జిల్లా నుంచి 12 పాటశాలల 240 మంది విద్యార్ధినిలు పాలుగున్నారు.మూడు రోజులు పాటు జరిగే ఈ పోటిలు భీమిలి గురుకుల పాఠశాల ఆవరణలో జరుగుతున్నా యని ఇందులో కభాడీ, ఖోఖో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, బ్యాడ్మింటన్, టెన్నీకాయిట్, చదరంగం, 100,200, 400, 800,మీటర్ల పరుగు పందెం,లాంగ్ జంపు ,హై జంపు ,జవేలేన్ త్రో తదీతర పోటీలు నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమానికి బీమిలి మండలాద్యక్షు రాలు యరబాల.క్రిష్ణవేణి, ఆంధ్రప్రదేశ్ బాలికల గురుకుల పాటశాలల సెక్రటరీ ఎం.నాగ భూషణశర్మ,, ఎస్.ఇ.జి.. వెంకటరమణ,డి.ఇ.ఓ జి.నాగమణి,మాజీ మంత్రి ఆర్.ఎస్. డి.పి.ఏ.ఎన్.రాజు, భీమిలి ఇన్ ఛార్జ్ చుక్కా విజయబాబు ,భీమిలివ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ కోరాడ నాగ భూషణరావు, మణిశంకర్ నాయుడు,జిల్లా రూరల్ మహిళా అద్యక్షులురాలు.కురిమిన లీలావతి, భీమిలి, తగరపువలస టి.డి.పి అద్యక్షులు గంటా నూకరాజు,కొప్పల .రమేష్. టి.డి.పి.నాయుకులు యరబాల.అనిల్ ప్రసాద్ ,బి.సూర్య నారయణ,బి.ఉమ,మాజీ చైర్ పెర్సన్ గాడు చిన్న.కుమారి , భీమిలి ప్రభుత్వ బాలికల గురుకుల పాటశాల ప్రిన్సిపాల్ బి.ఆర్. రామరాజు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## రద్దుతో ఏం లాభం!?

అవినీతిని, లంచగొండితనాన్ని అంతం చేస్తానని పదేపదే చెబుతున్న మోదీ ప్రజాప్రతినిధుల విషయంలో తీసుకుంటున్న చర్యలేవో చెప్పటం లేదు. కొందరికి ఎన్నికల నామినేషన్ల సందర్భంగా సమర్పించిన అఫిడవిట్లలో చూపిన దానికన్నా 500 శాతం ఆస్తులు ఎలా పెరిగాయో ఇప్పటికీ ఏ విచారణ చేపట్టలేదని సాక్షాత్తూ సుప్రీంకోర్టే నిలదీసింది. ఎన్నికల్లో చలామణి అవుతున్న నల్లడబ్బును ఎన్నికల కమిషన్ అరికట్టలేకపోతున్నది కాబట్టి పెద్దనోట్లను రద్దు చేశామని మోదీ ప్రభుత్వంచెబుతున్నది. పెద్దనోట్లను రద్దు చేసి నేటికి ఏడాది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాజకీయపక్షాల భావనలు, స్పందనలు ఎలా ఉన్నా ప్రజలు మాత్రం బాధితులుగా మిగిలారన్నది వాస్తవం. పెద్దనోట్ల రద్దుతో దేశంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని, నల్లధనాన్ని నడ్డి విరిచామని మోదీ ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుతున్నది. మరోవైపు పెద్ద నోట్ల రద్దు దేశ ఆర్థిక వ్యవస్థపై చేసిన పెద్ద వినాశకరదాడిగా ప్రధాన ప్రతిపక్షాలన్నీ విమర్శిస్తున్నాయి. పెద్ద నోట్లరద్దు పారిశ్రామిక పెద్దలకే మేలుచేసి, సామాన్యులను ఇక్కట్ల పాలు చేసిందంటూ దేశంలోని పద్దెనిమిది రాజకీయపక్షాలు ఈ రోజును దుర్దినంగా పాటిస్తున్నాయి. పాలక, ప్రతిపక్షాల వాదాలెలా ఉన్నా పెద్ద నోట్ల రద్దు జన జీవితంపై తీవ్ర ప్రభావం చూపింది. అప్పటిదాకా జేబు లో ఉన్న వెయ్యి, ఐదు వందల రూపాయల నోట్లన్నీ చెల్లకుండాపోయాయి. మరుసటిరోజు తెల్లారి నిత్యావసరాల కోసం చెల్లుబాటయ్యే చిల్లర నోట్ల కోసం దేశమంతా బ్యాంకుల ముందు బారులు తీరే స్థితి వచ్చింది. పరిస్థితిని గమనించిన ప్రభుత్వ పెద్దలు ప్రజలంతా సహకరించాలని మూడు నెలల్లో అంతా సర్దుకుంటుందని, ప్రజల అవసరాలకు చాలినన్ని నోట్లు అందు బాటులోకి వస్తాయని చెప్పారు. కానీ ఏడాది గడుస్తున్నా పెద్ద నోట్ల రద్దు ప్రభావం వీడలేదు. ముఖ్యంగా రైతులు నేటికీ తమ వ్యవసాయ పనులకు, పెట్టుబడులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి చిన్న విషయానికి తీవ్ర అసహనాన్ని ప్రదర్శించే పట్టణ మధ్యతరగతి ప్రజలు కూడా మోదీ చెప్పిన మాటలను విశ్వసించి కొంత కాలం దాకా ఓపిక పట్టారు. ఒక మంచి కోసం ఈ మాత్రం ఓర్పును తెచ్చుకుందామని బ్యాంకుల ముందు గంటల కొద్దీ సహనంతో వరుస కట్టారు. ఇలాంటి వారంతా ఇప్పుడు మోదీ మాటలు, చేష్టలపై పెదవి విరిచే పరిస్థితి రావటం గమనార్హం.

వెయ్యి, ఐదు వందల నోట్లను రద్దు చేస్తున్నట్లు గత ఏడాది 2016 నవంబర్ 8న ప్రధాని గంభీర ప్రకటన చేశారు. దేశంలోనూ, విదేశీ బ్యాం కుల్లోనూ మేటలు వేసుకున్న 24 లక్షల కోట్ల రూపాయలు పేదల జేబుల్లోకి నడిచి వస్తుందన్నా రు. ఇందులో దమ్మిడి కూడా దేశ దరి చేరలేదు. ఈ ఏడాది జూలై నుంచి అమలులోకి తెచ్చిన జీఎ స్టీ కూడా దీనికి తోడైంది. మొత్తంగా చూస్తే విప్లవాత్మకమైనవిగా చెబుతున్న పెద్ద నోట్ల రద్దు, వస్తు సేవ ల పన్ను (జీఎస్టీ)తో దేశ ఆర్థిక వ్యవస్థ కుంటుపడి, ప్రజాజీవనం అస్తవ్యస్తం అయ్యింది. అయి నా ప్రధాని మోదీ లంచగొండితనంపైనా తాను ప్రారంభించిన దాడి ఆపేది లేదని చెబుతున్నారు. పెద్ద నోట్ల రద్దుతో ఏడు మంచి ఫలితాలు సాధించామంటున్నారు. ఉగ్రవాదం, వామపక్ష తీవ్రవా దం నడ్డి విరిగిందని, కశ్మీర్‌లో 75శాతం రాళ్లదాడులు తగ్గిపోయాయంటున్నారు. 2.24 లక్షల షెల్ కంపెనీలు మూత పడ్డాయని, బోగస్ అకౌంట్లు, నకిలీ కంపెనీలు మటుమాయం అయ్యాయని చెబుతున్నారు. ఇదంతా పెద్ద నోట్ల రద్దుతోనే సాధ్యమైందని చెప్పుకొస్తున్నారు. ఈ గణాంకాలు ఎలా ఉన్నా దేశ ఆర్థిక వ్యవస్థ, ప్రజాజీవనం అతలాకుతలం అయ్యాయి. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు కుంటుపడ్డాయి. లక్షలాదిమంది ఉపాధి కోల్పో యారు. వృద్ధి రేటు క్షీణించింది. కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడులు ఆగలేదు. దొంగనోట్ల ముద్రన కొనసా గుతున్నది. ఇలాంటి విధానాలు ప్రవేశపెట్టే ముందు ప్రభుత్వ పెద్దలు అందుకు సంబంధించిన ముందస్తు చర్యలు చేపట్టాలని పెద్దనోట్ల రద్దు ప్రక్రియ తేటతెల్లం చేసింది. అధికారపార్టీలోని పెద్దలు కూడా ముందస్తు చర్యలు తీసుకుంటే ఇంతటి కష్టాలు వచ్చే కావని చెప్పటం ప్రభుత్వ తొందరపాటును సూచిస్తున్నది.

అవినీతిని, లంచగొండితనాన్ని అంతం చేస్తానని పదేపదే చెబుతున్న మోదీ ప్రజాప్రతినిధుల విషయంలో తీసుకుంటున్న చర్యలేవో చెప్పటం లేదు. కొందరికి ఎన్నికల నామినేషన్ల సందర్భంగా సమర్పించిన అఫిడవిట్లలో చూపిన దానికన్నా 500 శాతం ఆస్తులు ఎలా పెరిగాయో ఇప్పటికీ ఏ విచారణ చేపట్టలేదని సాక్షాత్తూ సుప్రీంకోర్టే నిలదీసింది. ఎన్నికల్లో చలామణి అవుతున్న నల్లడబ్బును ఎన్నికల కమిషన్ అరికట్టలేకపోతున్నది కాబట్టి పెద్దనోట్లను రద్దు చేశామని మోదీ ప్రభుత్వం చెబుతున్నది.

## కాకికాడలో శిశువు కిడ్నాప్ కేసు సుఖాంతం

కాకినాడ : మూడు రోజుల క్రితం ప్రభుత్వ ఆస్పత్రిలో అపహరణకు గురైన శిశువు ఉదంతం సుఖాంతమైంది. అపహరణకు గురైన బుజ్జాయి ఆచూకీని పోలీసులు గుర్తించారు. శిశువును అపహరించిన మహిళను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ ఆ శిశు వును తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా మూడు రోజుల క్రితం ముఖానికి ముసుగు ధరించి వచ్చిన ఓ మహిళ ... ప్రసూతి ఆస్పతి వార్డులో ఉన్న గంటా లక్ష్మి అనే మహిళ అనే బాలింత నుంచి ఒక్కరోజు వయస్సు ఉన్న ఆడశిశు వును వ్యాక్సిన్ కోసమని నమ్మబలికి వెంట తీసుకు వెళ్లింది. చిన్నారి అమ్మమ్మ వెళ్లినా.. ఆమె కళ్లుగప్పి..శిశువును ఆగంతకురాలు అపహరించింది. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా పోలీసులు నిందితురాలిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

## కడుపులో 263 నాణేలు!?



న్యూఢిల్లీ : మధ్యప్రదేశ్‌లోని రేవా జిల్లా ఆసుపత్రిలో ఒక యువకుడి కడపులోంచి కేజీ బరువున్న ఇనుప పదార్థాలను వైద్యులు తొలగించారు. ఒక వ్యక్తి కడుపులో ఈ స్థాయిలో ఇనుప వ్యర్థాలు ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని వైద్యులు తెలిపారు. ముగ్గురు వైద్యులు.. మూడు గంటలపాటు సుదీర్ఘంగా ఆపరేషన్ చేసి వ్యర్థాలను తొలగించారు.

రేవా జిల్లాలోని మారేమూల గ్రామానికి చెందిన సదరు వ్యక్తి కడుపు నుంచి మొత్తంగా 263 నాణేలను తొలగించినట్లు వైద్యులు ప్రకటించారు. రూ. 2, రూ. 5, రూ. 10 నాణేలు అందులో ఉన్నాయని.. వాటి విలువ రూ. 790 ఉంటుందని వైద్యులు తెలిపారు. నాణేలతో పాటు విరిగిపోయిన సైకిల్ చైన్ ముక్కలు, సూదులు, గోర్లు.. ఉన్నాయన్నారు. కడుపులో వ్యర్థాలు భారీగా పేరుకుపోవడంతో.. సదరు యువకుడు తీవ్ర అనారోగ్యానికి గురైనట్లు వైద్యులు చెప్పారు. ఈ నేపథ్యంలోనే అతనికి ఆపరేషన్ చేసి.. వాటిని తొలగించామని, ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు.

## రానున్న ఎన్నికలే నాకు చిట్టచివరివి : సీఎం సిద్దరామయ్య



బెంగళూరు: దక్షిణాదిలో మళ్ళీ పాగా వేయాలని ఉవ్విళ్ళూరుతున్న బీజేపీకి మళ్ళీ నిరాశ తప్పదని ముఖ్యమంత్రి సిద్దరామయ్య పేర్కొన్నారు. విజయపుర జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. 2018లో జరగనున్న శాసనసభ ఎన్నికలే తనకు చిట్టచివరివన్నారు. ఆ తర్వాత రాజకీయాల నుంచి రిటైర్ కావాలన్న ఆలోచన ఉందన్నారు.

ప్రజలు కోరుకుంటేనే తన కుమారుడు డాక్టర్ యతీంద్ర రాజకీయల్లోకి వస్తారని సిద్దరామయ్య స్పష్టం చేశారు. వంశపారంపర్య రాజకీయాలపై తనకు ఆసక్తి లేదన్నారు.

పదేళ్ళ పాటు మైసూరు జిల్లాలోని వరుణ శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించానని 2018 శాసనసభ ఎన్నికల్లో మరోమారు చాముండేశ్వరి నియోజకవర్గం నుంచే పోటీ చేస్తారని ఆయన స్పష్టం చేశారు.

## నైతిక విలువలు ముఖ్యం




చెన్నై : ప్రతి విద్యార్థి నైతిక విలువలను పాటించడం ప్రథమ కర్తవ్యంగా భావించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిత్వాన్ని విడనాడరాదని మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుష్పా సత్యనారాయణ హితవు పలికారు. జార్జిటౌన్‌లోని శ్రీకన్యకాపరమేశ్వరి మహిళా కళాశాల 15వ స్నాతకోత్సవం కళాశాల ప్రాంగణంలోని ఆరుబయట రంగస్థలంపై ఘనంగా ఏర్పాటైంది. ముఖ్యఅతిథిగా పుష్పా సత్యనారాయణ విశ్వవిద్యాలయం స్థాయిలో తొలి పది ర్యాంకులు సాధించిన 49మందితో పాటు మొత్తం 479 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ... కళాశాల విద్యతో సరిపెట్టుకోరాదన్నారు. ఎప్పటికప్పుడు వస్తున్న నూతన ఆవిష్కరణలను ఆకళింపు చేసుకుని నిత్య విద్యార్థిగా ఎదగాలని కోరారు. సమాజంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు దీటుగా ఎవరికివారు సిద్ధం కావాలని సూచించారు. ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా తమ ఉన్నతికి పాటుపడిన తల్లిదండ్రులు, గురువులను ఎన్నటికీ మరవరాదని సూచించారు. విద్య నేర్పిన కళాశాలకు సాయమందించడం మరువొద్దని తెలిపారు. ప్రతి ఒక్కరికీ బంగారు భవిత సొంతం కావాలని ఆకాంక్షించారు. ఎప్పు డూ రద్దీగా ఉండే జార్జిటౌన్‌లో ప్రశాంత వాతావరణంతో కూడిన మహిళా కళాశాలను ఏర్పాటు చేసిన నిర్వాహకుల కృషిని అభినందించారు. పలు విషయాలను హృదయాలకు హత్తుకునేలా వివరించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.మోహనశ్రీ తమ నివేదికలో 91 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. 82 శాతం విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు లభించాయని కరతాళ ధ్వనుల మధ్య ప్రకటించారు. ముఖ్యఅతిథిని కళాశాల నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. వైస్ ప్రిన్సిపల్ (అకడమిక్) డాక్టర్ ఎంపీ నప్పినాయ్ ముఖ్యఅతిథిని పరిచయం చేశారు. కళాశాల కరస్పాండెంటు గుగ్గిలం రమేశ్ స్వాగతం పలికారు. తమిళ విభాగాధిపతి డాక్టర్ కె.లక్ష్మి వందన సమర్పణ చేశారు. వాసవీమాత, తమిళతల్లి ప్రార్థనలతో మొదలైన కార్యక్రమం జాతీయ గీతాలాపనతో ముగిసింది. కళాశాల నిర్వహిస్తున్న ధర్మసంస్థ పాలక మండలి అధ్యక్షులు కొల్లా వేంకటచంద్రశేఖర్‌తోపాటు సభ్యులు నాళం శ్రీకాంత్, వూటుకూరి శరత్‌కుమార్, దేసు లక్ష్మీనారాయణ కూడా పాల్గొన్నారు. మరో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పీబీ వనిత వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## కవి సమయం

### సజ్జన సాంగత్యం

గంగానది జన్మంతర పాపమును
చంద్రుడు శారీరక, మానసిక తాపమును
కల్పవృక్షం దారిద్రమును
తీర్థక్షేత్ర దర్శనం మానసిక క్లేశమును
హరించి పవిత్రతలను చేకూర్చగా
సత్పురుష సాంగత్యం
పాప, దైన్య,తాపములను
సమూలంగా హరించివేయును
దర్శించినంతనే ఫలితమును
ఒనరించును సాధు సమాగమం
దుస్సాంగత్యం అగ్నితో సమానం
సత్సాంగత్యం నీరు వంటిది

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ ఫోన్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : సప్తమి ఉ. 10.50
ఉత్తరాషాడ రా. 11.56 వ.ఉ. 6.19ల 8.04 వ.తె. 4.16

ఆదివారం
23-11-2017

**మేషం** : విద్యార్థులకు కోపం తారాస్థాయికి చేకూరుతుంది. కంట్రోల్ చేసుకోవడం వల్ల బంధు మిత్రులతో గుర్తింపు లభించగలదు. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. కీలకమైన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టనష్టాలు ఎదుర్కొంటారు. వాహనం నడుపుటలో మెలకువ అవసరం.

**వృషభం** : ప్రముఖులు, సన్నిహితుల కలయిక సాధ్యంకాదు. నిరుద్యోగయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఆత్మీయులకు విలువైన బహుమతులు అందిస్తారు. ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు.

**మిథునం** : అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, జాయింటు వ్యాపారస్తుల శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. గతంలో విడిపోయిన భార్యాభర్తలు తిరిగీ కలిసే అవకాశం ఉంది. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు లాభదాయకం.

**కర్కాటకం** : మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. ఉద్యోగం చేయు స్త్రీలకు దూరప్రాంతాలకు బదిలీలు అవుతాయి. శస్త్ర చికిత్స చేయునప్పుడు వైద్యులకు ఏకాగ్రత అవసరం. కార్మికులకు, ప్రైవేటు సంస్థలందు పనిచేసే క్రింది ఉద్యోగస్తులకు తగిన గుర్తింపు లభిస్తుంది.

**సింహం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాల గూర్చి తగాదాలు రావచ్చు. ప్రముఖుల ద్వారా ఉద్యోగస్తులు కొత్త పనులు చేపడతారు. కుటుంబంలో ఒకరి ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనువైన సమయం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది.

**కన్య** : నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు ఓర్పు, నేర్పు ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి. బంధుమిత్రులతో కీలకమైన విషయాలు చర్చలు జరుపుతారు. ఖర్చులు ప్రయోజనకరం.

**తుల** :కొన్ని ముఖ్యమైన విషయాల్లో పట్టువిడుపు ధోరణితో వ్యవహరించటం మంచిది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్‌లకు సంతృప్తి, ప్లీడర్లకు చికాకులు తప్పవు. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారులకు మందకొడిగా ఉంటుంది. పారిశ్రామిక, కార్మిక సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. మీ శత్రువులే మీకు మిత్రులై సహాయ, సహకారాలను అందిస్తారు.

**వృశ్చికం** : ఉత్తర ప్రత్యుత్తరాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారులకు ఆశించినంతగా పురోభివృద్ధి ఉండదు. ఉద్యోగస్తులు పదోన్నతి కోసం చేసే యత్నాలు కొంతవరకు సఫలం అవుతాయి. ప్రయాణాలు, ఇతర కార్యక్రమాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలకై చేయు ప్రయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి.

**ధనుస్సు** : స్త్రీలకు అలం కరణలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. ఉద్యోగస్తులు తోటివారి నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ఒక ముఖ్య విషయమై న్యాయసలహా పొందవలసి వస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి శుభదాయకం. ప్రైవేటు సంస్థల్లోని వారికి ఊహించని మార్పులు సంభవిస్తాయి. ప్రేమికులు శుభవార్తలు వింటారు.

**మకరం** :గృహంలో మార్పులు, చేర్పులకై చేయు ప్రయత్నాలు వాయిదా పడతాయి. కుటుంబీకుల ఆరోగ్యంలో శ్రద్ధ వహిస్తారు. ఒక విషయంలో మీ జీవిత భాగస్వామి సలహా పాటించటంవల్ల కలసి రాగలదు. ఉపాధి పథకాల దిశగా నిరుద్యోగుల ఆలోచనలు ఉంటాయి. విదేశీయాన యత్నా లలో ఆటంకాలు తొలగిపోగలవు. పరోపకారానికి పోయి సమస్యలు తెచ్చు కోకండి.

**కుంభం** :ఉద్యోగస్తులు అధికారులతో ఏకీభవించలేరు. ఏజెంట్లకు, బ్రోకర్లకు పురోభివృద్ధి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో ప్రతికూలతలు, చికాకులు ఎదురవుతాయి. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లోని వారి శ్రమకు తగిన ప్రతిఫలం కానరాదు.పెద్దల ఆశీస్సులు మీకు మెండుగా లభిస్తాయి. ఇది సుఖపడే మార్గం అని రెడీమేడ్‌గా ఎక్కడా ఉండదు. మన మనస్సును బట్టి... మనలను బట్టి వుంటుంది.

**మీనం** : మిత్రుల నుండి ఒక ముఖ్య సమాచారం అందుకుంటారు. విద్యార్థినులు పట్టుదలతో శ్రమించిన సత్ఫలితాలు సాధించగలరు. క్రయవిక్రయాలు సామాన్యం. కొత్త కొత్త వ్యాపార రంగాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు ఓర్పు, నేర్పు ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి.

## స్థల పురాణం



అర్జునునితో మల్లయుద్ధము చేసిన ఈశ్వరుడు కావున మల్ల ఈశ్వరుడు మల్లేశ్వరుడైనాడని, మల్లికాసుమాలచే పూజించ బడటం వలన మల్లిఈశ్వరుడు మల్లీశ్వరుడైనాడని ఒక ఐతిహ్యం. మహిషా సురమర్దినిగా ఇందకీలాద్రిపై నున్న కనకదుర్గ అష్ట బాహువులతో వివిధ ఆయుధ ధారిణియై మనకు దర్శనమిస్తోంది. దీనికి ఆధారంగా దేవీభాగవతంలో ఒక కథ కన్పిస్తోంది. శుంభ నిశుంభులను రాక్షసులు శివుని మెప్పించి పురుషుని వలన మరణం లేకుండా వరం పొందుతారు. ఆ వర గర్వంతో దేవత లను యజ్ఞ హవిస్సులను సైతం హరించసాగారు. దేవతలు వెళ్లి శివునితో మొరపెట్టుకున్నారు . శివుని అర్థభాగమైన గౌరి తన శరీరమునుండి ఒక స్త్రీమూర్తిని అవతరింపజేసింది ఆమె పేరు కౌశిక. ఆమె సౌందర్యా నికి మోహితులై తమను పెళ్లి చేసు కోవలసిందిగా కౌశిక వద్దకు రాయబారం పంపించారు శుంభ నిశు ంభులు. యుద్ధంలో తనను ఓడించిన వారినే వివాహం చేసుకుంటానన్నది కౌశిక. ఆ యుద్ధంలో రాక్షస సేనానాయకులైన ధూమ్రలోచనుడు, చండముండులను సంహ రించి, ఉగ్రరూపిణియై ప్రచండదుర్గగా శుంభనిశుం భులను సైతం మట్టుపెట్టింది తల్లి.

ఇంద్రకీలాద్రిపై వెలసిన ఆ ఉగ్రరూపిణిని దర్శించడానికి దేవతలు కూడ భయపడుతుంటే ఆదిశంకరులు శ్రీ చక్ర స్థాపన చేసి ఆమెలోని రౌద్రకళలనన్నింటిని వేరొకమూర్తిలోకి ఆవాహన చేసి శాంత మూర్తిగా మార్చి మల్లేశ్వరునితో శాంతి కళ్యాణం జరిపించారని ఆనాటి నుండి ఆమె కనకదుర్గయై భక్తులను కాపాడుతోందని స్థల పురాణం చెబుతోంది.

**ఆలయ ప్రత్యేకత** : ఇంద్ర కీలాద్రిపై వెలసిన కనకదుర్గ స్వయంభువు. ఈమె అష్టభుజాలు కలిగి,శంఖ చక్ర గదా ఖడ్గ పాశ భిండి వార త్రిశూలాది ఆయుధాలను ధరించి అభయహస్తంతో మహిషాసుర మర్ధనిగా మనకు దర్శనమిస్తోంది. ఈవిడ మహిషాసుమర్ధని అయితే దుర్గమ్మ ఎక్కడ అని వెతుకులాడే భక్తకోటికి మన పూర్వీకులు ఒక నమ్మకాన్ని ప్రచారం చేశారు. ఇంద్రకీలాద్రి ఫైనే గుహల్లో ఎక్కడో కనకదుర్గాదేవి మూర్తి ఉందని, ఆమెను నిత్యం యోగులు ఋషులు యక్షులు కిన్నెరులు దేవతలు సేవించుకుంటూ ఉంటారని మహిషా సురమర్ధని ప్రథమ ద్వారం కాగా రెండవద్వారం వద్ద చింతా మణి దుర్గాదేవి దర్శనం లభిస్తుందని చెబుతున్నారు.

ఈ విధమైన వాదనే వేదాద్రి యోగానందనరసింహస్వామి విషయం లోను విన్పిస్తోంది. స్వామివారు గుహలో ఉన్నారని నేను వెళ్లి వచ్చా మని వయోవృద్ధులై మరణించబోతూ నాతో చెప్పిన వాళ్లున్నారు. మరికొన్ని ప్రముఖ దేవాలయాల్లో కూడ ఇటువంటి వాదనలు విన్నాము. వీటిని స్థూలంగా విశ్లేషిస్తే మంత్రద్రష్టలు ఉపాసనాపరులైన మనపూర్వీకులు అనేక వేరువేరు కారణాల వలన మూలమూర్తులను మరుగుపరచి ప్రతిష్ఠామూర్తులలో మూలరూపశక్తులను ఆవాహన చేసి మనకందించారేమో ననిపిస్తోంది. ఇది విషయాంతరము... చర్చనీయార్హము. సింహ వాహనారూఢయైన మహిషాసురమర్ధనిగా కనకదుర్గమ్మ కొలువు తీరివుంది. ఆమెకు ఎడమ వైపు శ్రీచక్రం ప్రతిష్ఠించబడింది. ధుర్గామల్లేశ్వర స్వామి వార్లకు జరిగే పూజలన్నీ ఈ శ్రీచక్రానికే జరుగుతాయి. ప్రక్కనే గణపతి విగ్రహం దర్శనమిస్తుంది. విజయవాడ శక్తి ప్రధానక్షేత్రమైప్పటికి ఇచ్చట శాక్తేయ విధానంలో ఆరాధన జరగటం లేదు. ఇది ఇక్కడి ప్రత్యేకత. మహిషాసురుడనే రాక్షసుని సంహరించిన ఆదిశక్తి మహిషాసుర మర్ధనియైంది.ఆ కథ ఇలా ఉంది. దితి రాక్షసుల తల్లి. తనసంతా నాన్నిఇంద్రుడు మట్టుపెడుతుండటంతో ఇంద్రుని చంపగలిగిన కుమారుని కోసం సుపార్శ్వుడనే ముని ఆశ్రమం ప్రక్కగా దితి ఘోరతపస్సు

## సంకీర్తన



ప్రారంభించింది. ఆమె తపస్సువేడికి కోపగించిన సుపార్శ్వుడు నీకు మహి షుడు పుడతాడని శపిం చాడు. ఆమెకు ప్రత్యక్ష మైన బ్రహ్మ సైతం ముఖము మహిషమై మిగిలిన శరీరం నరరూ పంతుండే కుమారుణ్ణి ప్రసాదించాడు. మహి షుడు తపస్సు చేసి శివుని మెప్పించి మరణం లేకుండా వరాన్ని కోరాడు. పుట్టిన వానికి మరణం తప్పదు అన్నాడు శివుడు. అయితే మగ వానితో మరణం లేనట్లు వరం పొందాడు మహిషుడు. మహిషుని ఆగ డాలను భరించలేని దేవతా గణం తమ నారీ తేజాల నన్నింటిని ఒక్క చోట చేర్చి ప్రార్థించారు.

ఆ తేజస్సు నుండి ప్రచండ శక్తి ఆవిర్భవించి మహిషాసురుని మట్టుపెట్టి మహిషా సురమర్ధ నియై పూజలందు కుంటోంది. ఇది ఒక స్థలపురాణం.

# పుర యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి



కాకినాడ : నగరపాలక సంస్థలో సమస్యల పరిష్కారం కోసం రూపొందించిన పుర యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కె.శివపార్వతి అన్నారు. స్థానిక పీఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం పుర యాప్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పుర యాప్ ద్వారా పలు సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు. పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర సమస్యలపై యాప్ ద్వారా ఫిర్యాదు చేయటంతోపాటు పన్నులు చెల్లించటం వంటి పనులను కూడా చేసుకోవచ్చునని ఆమె వివరించారు. విద్యార్థులు దీనిపై అవగాహన పెంచుకుని ఇతరులను చైతన్యం వంతుల్ని చేయాలని కమిషనర్ కోరారు. పుర యాప్‌ను వినియోగించటం ద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పాయింట్లు నమోదవుతాయని వివరించారు. తద్వారా నగరానికి మెరుగైన ర్యాంకు లభిస్తుందని కమిషనర్ తెలిపారు. ఈ యాప్‌పై అదనపు కమిషనర్ వై.శ్రీనివాసరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ఆవరణలో పచ్చదనం- పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉప కమిషనర్ రమేష్‌కుమార్, కార్పొరేటర్ మాకినీడి శేషుకుమారి, కళాశాల ప్రిన్సిపల్ చప్పిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రథోత్సవం

బిక్కవోలు : బిక్కవోలు శ్రీకుమార సుబ్రహ్మణ్యేశ్వరుని రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పల్లె శ్రీనివాసరెడ్డి స్వామి వారికి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 1.05 గంటలకు స్వామి వారికి ఆయన వసంతం చల్లారు. జయజయధ్వానాలతో స్వామి వారి రథం ముందుకు కదిలింది. ఏటా మాదిరిగానే తొలుత రథం లాగడానికి దేవాలయం వద్ద భక్తులు పోటీపడ్డారు. దేవాలయం నుంచి వంగా వారి వీధి మీదుగా నంబోరు దేవాలయం వద్దకు చేరింది. అక్కడి నుంచి నెమ్మదిగా కదులుతూ మెయిన్ రోడ్డుకు వచ్చింది. ప్రతి కూడలిలోను రథం ఆగుతూ వచ్చింది. గ్రామానికి చెందిన మహిళలు నైవేద్యాలు తీసుకొచ్చి స్వామి వారికి ఆ కూడళ్లలో నిలబడి అందించారు. దారిపొడవునా గ్రామానికి చెందిన భక్తులతో పాటు ఇతర గ్రామాలకు చెందిన వారు కూడా రథం నడిచే దారి పొడవునా బారులుతీరి ముకుళిత హస్తాలతో స్వామి వారికి నమస్కరించారు. కొందరు మహిళలు తమ పిల్లల్ని అర్చకుల చేతికి ఇచ్చి స్వామి వారికి చూపించి దీవెనలు అందించాలని కోరారు. సినిమాహాలు సెంటరు నుంచి నెమ్మదిగా మెయిన్ రోడ్డు అంతా తిరిగి చివరికి రాజారావుపేట రోడ్డుకు మళ్లింది.

# అపుటా నూతన కార్యవర్గం ఎన్నిక



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(అపుటా) నూతన కార్యవర్గం ఎన్నికయింది. ఆదివారం ఉదయం ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో జరిగిన యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నవ్యాంధ్రలో 13 జిల్లాలలోని విశ్వవిద్యాలయ టీచర్స్ అసోసియేషన్స్ సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అపుటా నూతన గౌరవ చైర్మన్‌గా ఆచార్య జాలాది రవి(ఏయూ), చైర్మన్‌గా డాక్టర్ జి.రోశయ్య(ఏఎన్‌యూ), జనరల్ సెక్రటరీగా డాక్టర్ డి.వి రామకోటి రెడ్డి(ఏయూ), వైస చైర్మన్‌లుగా ఆచార్య కె.మల్లిఖార్జున రెడ్డి (ఎస్‌కెడి), ఆచార్య పి.రవికుమార్(ఎస్.వి వెటర్నటీ వర్సిటీ), కోశాధికారిగా డాక్టర్ డి.రామ చంద్రన్(ఏఎన్‌యూ)లు ఎన్నికయ్యారు. రీజినల్ సెక్రటరీలుగా ఆచార్య కె.గంగయ్య (యోగివేమన), డాక్టర్ ఎ.వి.వి.యస్ స్వామి (ఏఎన్‌యూ) తదితర సభ్యులను ఎన్ను కున్నారు. నూతన కార్యవర్గం మాట్లాడుతూ ఏడో వేతన సంఘం సిఫార్సులు అమలు, ఉద్యోగ విరమణ వయస్సును 62 నుంచి 65కు పెంపులద చేయాలని, కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత విధానాన్ని కొన సాగించాలని ప్రభుత్వంపై వత్తిడి తీసుకు రావాలని నిర్ణయించిందన్నారు. వీటికి అను గుణంగా భవిష్యత్ కార్యక్రమాలను నిర్వహిస్తా మన్నారు.

# డీఎస్పీ, ఆర్డీవోను కలిసిన బాధితులు

నాంపల్లి : స్థిరాస్తి వ్యాపారి చేసిన మోసంపై నాంపల్లి మండలం లక్ష్మణాపురం గ్రామానికి చెందిన రైతులు దేవరకొండ డీఎస్పీ రవికుమార్‌ను కలిసి తమ సమస్యలను మొర పెట్టుకున్నారు. గ్రామానికి చెందిన కొందరు రైతులు ఇటీవల డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూ సేకరణలో ప్రభుత్వం వారికి పరిహారం చెల్లించింది. గ్రామానికి చెందిన దేప ఈశ్వర్‌రెడ్డి రైతులను మభ్యపెట్టి హైదరాబాద్‌లో స్థిరాస్తి వ్యాపారం చేస్తే అత్యధికంగా ఆదాయం వస్తుందని నమ్మించాడు. దీంతో గ్రామంలో కొందరు రైతులు తమకు వచ్చిన పరిహారంలో కొంత డబ్బును ఈశ్వర్‌రెడ్డితో కలిసి పెట్టుబడిగా పెట్టారు. కొన్ని రోజులుగా ఈ వ్యాపారం కొనసాగుతుంది. ఇటీవల ఈశ్వర్‌రెడ్డి కనిపించకపోవడంతో అనుమానం వ్యక్తం చేసిన రైతులు పలుమార్లు ఆయన ఇంటికి వెళ్లినా ఈశ్వర్‌రెడ్డి కలవకపోవడంతో దీంతో ఆందోళన చెందిన రైతులు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా దేవరకొండ డీఎస్పీకి విచారణకు రాసారు. ఈ నేపథ్యంలో డీఎస్పీని కలుసుకొని వివరాలు అందజేశారు. విచారణ జరుగుతుందని, త్వరలో నిందితుడిని అదుపులోకి తీసుకుం టామని తెలిపినట్లు రైతులు తెలిపారు. అనంతరం ఆర్డీవో కార్యా లయానికి వెళ్లి ఆర్డీవో లేకపోవడంతో కార్యాలయ సూపరింటెంట్‌కు వినతిపత్రం అందజేశారు.

# దివ్యాంగులు ఎవరికీ తీసిపోరు

హైదరాబాద్: దివ్యాంగులు ఎవరికీ తీసిపోరని.. ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని డా.రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. శనివారం హోటల్ ఆదిత్యా పార్క్‌లో వివిధ కంపెనీలకు చెందిన హెచ్‌ఆర్ మేనేజర్లకు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకత, నిబంధనలేం చెబుతున్నాయనే తదితర అంశాలను వివరించారు. కార్పొరేట్ సంస్థల్లో దివ్యాంగులు పనిచేయలేరన్నది అపోహ మాత్రమేనని.. అవకాశం ఇస్తే తమను తాము నిరూపించుకుంటారని స్పష్టం చేశారు.

# దేవరాపల్లి ఎస్ఐగా నరిసింహమూర్తి



దేవరాపల్లి :మండల కెంద్రం దేవరాపల్లి ఎస్ఐగా నరిసింహమూర్తి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పని చెస్తున్న డి .ఈశ్వరరావు ను బుచ్చెయ్యపేట కు బదిలీ చేస్తూ జిల్లా ఎ స్పీ రాహుల్ దేవ్ శర్మ శుక్రవారం సాయింత్రం ఉత్తర్వులను జారీ చేశారు.

# రోడ్డు ఇలా... ప్రయాణం ఏలా?

పరవాడ:మండల కేంద్రమైన పరవాడ సబ్ స్టేషన్ జంక్షన్ వద్దమరియుమండలఅపీసు జంక్షన్ వద్ద గల రహదారి పూర్తిగా ధ్వంసమైంది. నిత్యం ఈ రహదారి గుండా బొగ్గులారీలు తిరగటము వల్ల ఈ రహదారి అంతా పెద్దపెద్ద గుంతలగా ఏర్పడ్డాయి. యలమంచిలి నుండి గాజువాక వెళ్ళే రహదారి సరిగ్గా మూడురోడ్ల జంక్షన్ వద్ద గుంతలగా ఏర్పడ్డాయి. వారము రోజులు నుండి కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై ఏర్పడిన గోతులు పెద్దవయ్యాయి. దీంతో రాకపోకలుకు వాహనచోదకులు ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. ఒకగొయ్యను తప్పించే క్రమంలో మరోక గోయ్యలో పడతున్నారు. అరకిలోమీటరుపైగారోడ్డుఅద్వానంగాఉంది.ద్వి చక్రవాహనదారులుఏమాత్రముఅజాగ్రత్తగావున్న ప్రమాదాలకుగురికావల్సిందే.అంతేకాక వాహానాలు మరమ్మత్తులుకు గురి అవు తున్నాయని వాహన చోదకులు గగ్గోలు పెడ తున్నారు.

ఇప్పటికైన అర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేస్తారని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



కాకినాడ : భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని భాజాపా కాకినాడ నగర దళిత మోర్చా అధ్యక్షుడు పైడిమళ్ళ చెరియన్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి ఏడిద కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం రేచర్లపేటలోగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు యెనిమిరెడ్డి మాలకొండయ్య, సిటీ అధ్యక్షుడు పెద్దిరెడ్డి రవికిరణ్,అంబేద్కర్ సేవలు కొనియాడారు.

ఈకార్యక్రమంలో చిట్నీడి శ్రీనివాస్, చీపూరివాసు,కోరాడ లక్ష్మీ తులసి, రవీంద్ర, భీమశేఖర్,అరుణవీరబాబు అధిక సంఖ్యలో భాజాపా దళిత మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయస్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో

# రూ.10,000లు చెక్కు అందజేత



మాధవధార : అభయ ఆంజనేయస్వామి ట్రస్ట్ మాధవధార వారు ఏర్పాటు చేసిన అభయ హస్తము (ఏప్రిల్ 06న రొజాచే ప్రారంభంకాబడిన) వితంతువులకు పిల్లల చదువు నిమిత్తము పథకం ద్వారా ప్రతి 15 రోజులకు 10,000 చొప్పున రూపాయలు ఒక కుటుంబానికి డ్రా ద్వారా ఎంపిక చేయడం జరుగు చున్నది. దీనిలో భాగంగా ఆదివారం అంబే ద్కర్ కోలనీ వాసి గొంప కనక మహాలక్ష్మి పైడి రాజు (లేట్) , వారికి సనపల చంద్ర మౌళి ఆర్థిక సహాయములో ఆది వారం గౌరవ అతిథి యైన ఉష కిరణ్ మరియు పార్టీ మహిళా రాష్ట్రకార్యదర్శి పేలా వెంకట లక్ష్మి మరియు సన పల చంద్ర మౌళి చేతులు మీదగా లబ్దిదారునికి పది వేల రూపాయలు అందజేయడం జరిగి నది.

ఈ కార్యక్రమములో లక్ష్మి నారాయణ రెడ్డి, శరత్ బాబు ,మరియు ఈ కార్యక్రమములో లబ్దిదారులు 25 వితంతు కుటుంబాలు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యంపై

# ప్రత్యేక దృష్టి సారించాలి



ఆదిలాబాద్ : పాఠశాలలను సందర్శించి పిల్లల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పాలనాధికారి బుద్ధప్రకాష్ ఎం.జ్యోతి వైద్యులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో వైద్యఆరోగ్యశాఖ, రిమ్స్ వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లావాసులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలందించాలని పేర్కొన్నారు. రిమ్స్‌లో వె%ద్యసేవల మరింత మెరుగుపర్చడంతో ప్రసవాల సంఖ్యను పెంచాల్సిన అవసరముందన్నారు. దంత పరికరాల, యంత్రాల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని డైరెక్టర్ అశోక్‌కు సూచించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలతో పాటు ఉప´కేంద్రా ల్లోనూ మందులు, సిబ్బంది అందుబాటులో ఉండి గ్రామీణులకు అవసరమైన వె%ద్యసేవలు అందించాలన్నారు. సమయపాలన పాటించి రోగులకు చికిత్సలు అందించాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లావె%ద్యఆరోగ్యశాఖ అధికారి డా.రాజీవ్‌రాజ్, అదనపు వె%ద్యాధికారులు ప్రభాకర్‌రెడ్డి, వసంత్‌రావు, శోభా పవార్ తదితరులు పాల్గొన్నారు.



37 వార్డ్ పరిధిలో గల బర్మాక్యాంప్ గ్రామంలో కొండమీద శ్రీనివాసనగర్ లో వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు అద్వర్యం లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం జరిగినది .ఈ కార్యక్రమం లో ముందు గా స్వర్గీయ అన్న నందమూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు .అనంతరం తెలుగుదేశం పార్టీ పతాక ఆవిష్కరణ చేసారు . అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను,ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ,మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కడుపులో ఉన్న బిడ్డ దగ్గరనుండి చనిపోయే వరకు ప్రతి మనిషి కి ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడున్న దేశం లో ఏకైక ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడు గారు అని కొనియాడారు .అనంతరం గ్రామం లో ప్రతి ఇంటికి వెళ్లి వారివారి సమస్యలను అడిగితెలుసుకొని సీఎం డాష్ బోర్డు కి అప్ ద్వారా తెలియజేయడమైనది .ఈ కార్యాక్రమం లో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అవలనారాయణ స్వామి ,బోకం స్వామి నాయుడు,డోకల కృష్ణ , సిరసపిల్లి సత్యనారా యణ రాజు , రొంగలి మహేశ్వరావు , గురు ఈశ్వరరావు ,ఈతలపక చంటి , గుమ్మిడి కుమారస్వామి ,మోర్త గణేశ్వరరావు , శకుంతల ,వరలక్ష్మి ,షైక్ మున్ని , పద్మ కుమారి ,నాగమణి , కనకరత్నం, లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించిన ముగ్గురిపై కేసు



కోదాడ : అదనపు కట్నం కోసం జయశ్రీని వేధించి హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన భర్త, అత్తమామలపై కేసు నమోదైంది. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రమణారెడ్డి విలేకరుల సమావేశంలో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి కేసు వివరాలను వెల్లడించారు. కోదాడ పట్టణానికి చెందిన వెంపటి శ్రావణ్‌కుమార్, కొమరబండకు చెందిన జయశ్రీతో 27-05-2011లో వివాహమైంది. ఆ సమయంలో పసుపు కుంకుమల కింద 2.20 ఎకరాల కుంటల భూమి, రూ.2లక్షల నగదు, ఐదు తులాల బంగారు ఆభరణాలను మృతిరాలి తల్లిదండ్రులు వంగవీటి సత్యనారాయణ, వంగవీటి ధనలక్ష్మిలు ఇచ్చారు. రెండేళ్లుగా వివాహ జీవితం సాఫీగా సాగింది. పిల్లలు లేరనే సాకుతో మానసికంగా వేధించి రెండో అమ్మాయితో వివాహం చేయమని జయశ్రీ తల్లిదండ్రులను ఒత్తిడి చేశారు. తల్లిదండ్రులు, బంధువులు నచ్చజెప్పి కొద్దిరోజులు వారిని ఆగమని చెప్పారు. మూడేళ్ల తర్వాత జయశ్రీ, శ్రావణ్‌కుమారులకు అమ్మాయి జన్మించింది. అమ్మాయి పుట్టిందనే సాకుతో జయశ్రీని మానసికంగా వేధింపులకు గురి చేశారు. నాలుగు నెలల క్రితం మృతురాలు మళ్లీ గర్భం దాల్చగా ఆడపిల్ల అని తెలియడంతో భర్త అదనంగా ఎకరం పొలం, రెండు లక్షల నగదు ఇవ్వమని లేకుంటే అబార్షన్ చేయిస్తానని బెదిరించాడు. జయశ్రీ తల్లిదండ్రులు ఇవ్వలేమని చెప్పడంతో ఆరు నెలల గర్భాన్ని బలవంతంగా తీయించారు. పెళ్లి సమయంలో పసుపుకుంకుమల కింద ఇచ్చిన భూమి భార్య పేరుపై ఉండటంతో దానిని విక్రయించి నగదును శ్రావణ్‌కుమార్‌కు ఇచ్చారు. ఈ నెల 19న ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బైరవునిపల్లికి మృతురాలి తాతా గాంధీకి ఆరోగ్యం బాగాలేదని తెలియడంతో జయశ్రీ తల్లిదండ్రులు వెళ్లారు. అక్కడకు జయశ్రీని శ్రావణ్‌కుమార్ తీసికెళ్లి రూ.2లక్షలు అదనపు కట్నం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతున్నానని నిత్యం వేధిస్తున్నాడని తన తల్లిదండ్రులకు జయశ్రీ తెలిపింది. నచ్చజెప్పి ఈ నెల 20న ఉదయం కోదాడకు పంపించారు. అదే రోజు భర్త శ్రావణ్‌కుమార్, అత్త రమాదేవి, మామ మనోహర్ కలిసి అదనంగా కట్నం తెమ్మని వేధించి కత్తితో ఎడమ చేయిని గాయపర్చారు. అదేరోజు సాయంత్రం ఇంట్లోని ఫ్యానుకు ఉరేసి ఆత్మహత్యగా చిత్రీకరించారు. కాగా మృతురాలి మరణంలో వరకట్న వేధింపులు కూడా ఉన్నట్లు పరిశోధనలో నిర్ధారణ అయినందున 302 ఐపీసీ(హత్య)తోపాటు 304-బి ఐపీసీ కింద నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు డీఎస్పీ తెలిపారు. తదుపరి ఎఫ్ఎస్ఎల్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టులు వచ్చిన తర్వాత నేరము రుజువె%తే ఆ సెక్షన్లకింద చార్జిషీటు వేయనున్నట్లు పేర్కొన్నారు.

ఈ విషయమై కొమరబండకు చెందిన వంగవీటి ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేశారు. సమావేశంలో సీఐ రజితారెడ్డి, ఎస్సై నజీరుద్దీన్ పాల్గొన్నారు.

# చెత్త సేకరణ క్రమం తప్పకుండా జరగాలి

బోరిగాం : ప్రతి గ్రామంలో చెత్త సేకరణ క్రమం తప్పకుండా జరగాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బోరిగాం, ధని గ్రామాలను ఆయన సందర్శిం చారు. ఇరు గ్రామాల్లో చెత్త సేకరణ, శ్మశాన వాటిక నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్మూలన కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగానే పంచాయతిలకు త్రిచక్ర సైకిళ్ల పంపిణీ చేసిందని చెప్పారు.పంచాయతి కార్మికులు క్షేత్ర స్థాయిలో పర్య టిస్తూ తడి పొడి చెత్తను సేకరించి గ్రామ సమీపంలోని డంపింగ్ యార్డుల్లో వేయాలని సూచించారు. విందు వ్యర్థాలు, నిత్యవసర వస్తు వ్యర్థాలు, ప్లాస్టిక్ పదార్థాలు ఆవాసాలు, వీధుల్లో నిల్వ ఉండకుండా పోయి పారిశుద్ధ్య నివారణ క్షేత్రస్థాయిలో పకడ్బందీగా జరగుతుందని తెలిపారు.

సైకిళ్లను వృథాగా వుంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంటా ఈవోపీఆర్డీ శేఖర్, ఏపీవో రామ కృష్ణ, సర్పంచి పూజారి శ్రీనివాస్, తుల లక్ష్మి, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షుడు నాగుల రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఇక స్కాటెగ్జిట్...?


బ్రెగ్జిట్ ప్రకంపనలు సద్దుమణగడం ప్రారంభం కాకముందే బ్రిటన్ పలు విధాలుగా రాజకీయ సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తోంది. పర్యవసానాలు బ్రిటన్ సరిహద్దులను దాటి, ఐరోపా ఖండం అంతటికీ వ్యాపిస్తాయేమోననే ఆందోళన సైతం వ్యక్తమౌతోంది. ఈయూ సభ్యత్వంపై మరోమారు ప్రజాభిప్రాయసేక రణ జరపాలనే ఒత్తిడి పెరుగుతుండగా, స్కాట్లాండ్ ప్రథమ మంత్రి నికోలా స్టర్జన్ బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యాన్ని కోరుతూ మరోమారు ప్రజాభిప్రాయసేకరణ జరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ప్రకటించారు. స్కాటెగ్జిట్‌కు అనుకూలంగా స్కాట్లు మొగ్గుతున్నారు. ఈయూ నుంచి బ్రిటన్ తప్పుకున్నా స్కాట్లాండ్ మాత్రం కొనసాగడానికి తగు ఏర్పాట్లు చేయాలనే తన వాదనను అది లగ్జెంబర్గ్‌లో జరిగిన ఈయూ కౌన్సిల్ సమావేశానికి విన్నవించింది. బ్రిటన్‌లో స్వయంప్రతిపత్తి కలిగిన భాగంగా ఉన్న స్కాట్లాండ్‌కు విడిగా ఈయూలో సభ్యత్వాన్ని కొనసాగించడం సాధ్యం కాదనే చెప్పాలి.

ఇంగ్లిష్ వారి ఆధిపత్యం పట్ల స్కాటిష్ ప్రజలకున్న అసం తృప్తికి శతాబ్దాల చరిత్ర ఉంది. ఆ జాతీయ ఆకాంక్షల ఆధారంగానే స్టర్జన్ నేతృ త్వంలోని స్కాటిష్ నేషనలిస్ట్ పార్టీ బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యాన్ని చాలా కాలంగా డిమాండు చేస్తోంది. 2014లో స్కాట్లాండ్ స్వాతంత్ర్యం కోసం నిర్వహించిన ప్రజాభిప్రాయసేకరణలో 55 శాతం బ్రిటన్‌లో భాగంగా ఉండాలని కోరుకున్నారు. బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం అంటే ఈయూలో సభ్యత్వాన్ని కోల్పోవడమనే వాదన ఆనాడు ఐక్యతావాదుల ప్రధాన అస్త్రం అయింది. బ్రిటన్ పౌరులుగా కంటే ఈయూ పౌరులుగా తమ అస్తిత్వానికి ఎక్కువ విలువనిచ్చే స్కాట్లు ఈయూ సభ్యత్వాన్ని కోల్పోవాల్సి వస్తుందనే ఐక్యతావాదుల వైపు మొగ్గు చూపారు. అలాగే బ్రెగ్జిట్ ఓటింగ్‌లో కూడా ఈయూ సభ్యత్వానికి అనుకూలంగా వారు 62 శాతం మద్దతు పలికారు. ఈ నేపథ్యంలోనే స్టర్జన్ ఏది ఏమైనా స్కాట్లాండ్ ఈయూలో సభ్యత్వాన్ని కొనసాగిస్తుందని, స్వాతంత్ర్యం కోసం మరోమారు ప్రజాభిప్రాయసేకరణకు వెళ తామని ప్రకటిస్తున్నారు. ఈయూ అధ్యక్షుడు మార్టిన్ షుల్జ్‌తో సైతం చర్చిస్తున్నారు.

2014 స్కాట్లాండ్ ప్రజాభిప్రాయ సేకరణలో ఈయూ మౌనం వహించింది. బ్రెగ్జిట్ తదుపరి కూడా అది అదే వైఖరిని అనుసరిస్తుందా అని చెప్పలేం. కానీ జర్మన్ చాన్సలర్ ఏంజెలా మర్కెల్ ముఖ్య మిత్రపక్షానికి చెందిన సీనియర్ సెనేటర్ గుంథర్ క్రిచ్‌బామ్ బ్రిటన్ నిష్క్రమించినా ఈయూ సభ్యత్వం 28గానే ఉంటుంది. స్కాట్లాండ్ స్వాతంత్ర్యం కోసం కొత్తగా ప్రజాభిప్రాయసేకరణను కోరుతుంది, అది ఎలాగూ నెగ్గుతుంది అని చేసిన వ్యాఖ్యలు బ్రెగ్జిట్ తదుపరి కొందరు ఈయూ ప్రముఖుల ఆలోచనా సరళిలో వచ్చిన మార్పును సూచిస్తుంది. ఇదిలా ఉండగా బ్రిటన్‌లోని మరో స్వయంప్రతిపత్తి ప్రాంతం ఉత్తర ఐర్లాండ్‌లో సైతం బ్రిటన్ నుంచి విడిపోయి, ఐర్లాండ్‌లో ఐక్యం కావాలనే డిమాండు ఊపందుకునే సూచనలు కనిపిస్తున్నాయి. బ్రెగ్జిట్ ఓటింగ్ లో స్కాట్లలాగే ఐరిష్ ప్రజలు కూడా ఈయూ సభ్యత్వానికి వ్యతిరేకంగా ఎక్కువగా ఓటు చేశారు. స్కాట్లలాగే, ఐరిష్ ప్రజలకు కూడా బ్రిటన్‌తో ఉన్న వైషమ్యాలు చారిత్రకమైనవి. ఉత్తర ఐర్లాండ్‌లోని ఐఆర్ఏ తిరుగుబాటు 1997కుగానీ సద్దుమణగ లేదు.


2014లో స్కాట్లాండ్ స్వాతంత్ర్యం ప్రజాభిప్రాయం తమ వంటి దేశాలలో వేర్పాటువాద ఉద్యమాలను ప్రోత్సహిస్తుందని స్పెయిన్ అప్పట్లో ఆందోళన వ్యక్తం చేసింది. బ్రెగ్జిట్ తదుపరి స్పెయిన్‌లోని కెటలోనియా స్వాతంత్ర్యం డిమాండు ఊపందుకుంటోంది. గత ఏడాది కెటలోనియన్ పార్టీలు నిర్వహించిన అనధికారిక ప్రజాభిప్రాయసేకరణలో 80 శాతం కెటలోనియన్లు స్వాతంత్ర్యం కోరారు. స్పెయిన్ నుంచి విడిపోయినా సంపన్న వంతమైన కెటలోనియాను ఈయూ వదులుకోదని స్వాతంత్ర్యవాదులవాదన. గ్రీస్, పోర్చుగల్, ఇటలీలలాగే స్పెయిన్ కూడా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉంది. 21 శాతం నిరుద్యోగంతో దారీతెన్నూ లేని స్థితిలో ఉంది. పైగా 1975లో ఫ్రాంకో మరణానంతర పరిస్థితికి మించిన తీవ్ర రాజకీయ ప్రతిష్టంభనలో కొట్టుమిట్టాడుతోంది.



# గుండెలో మంట, ఎసిడిటి నివారణకు మార్గాలు


ప్రస్తుత రోజుల్లో వయస్సుతో పనిలేకుండా హఠాత్తుగా వచ్చే అనారోగ్య సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. అందులో గుండెకు సంబంధించిన సమస్యలే అధికం. గుండెల్లో మంట అనేక కారణాల వలన కలుగవచ్చు ప్రాథమిక నిర్ధారణ అదనపు చిహ్నాలు, లక్షణాలమీద ఆధారపడి ఉంటుంది. గుండె మంట వలన వచ్చే చాతీ నొప్పి 'మండే' అనుభూతిని కలిగిఉంటుంది. బాగా వేయించిన ఆహారాలు అనేక సమస్యలు తెస్తాయి. వాటిలో గుండె మంట ఒకటి. తరచుగా వేపుడు ఆహారాలు తింటే ఛాతీలో కిందిభాగంలో మంట వస్తుంది. అది పొట్టకు కూడా వ్యాపిస్తుంది. దీనినే గుండెమంట అంటారు. గుండె మంట తరచుగా వస్తూంటే, సమస్యలు ఎక్కువవుతాయి. అటువంటి సమస్యలు రాకుండా వేపుడు ఆహారాలు తగ్గించి, ఉడికించిన ఆహారం తినాలి. ఇది సాధారణంగా రాత్రి భోజనం తరువాత వస్తూ వుంటుంది. ఈ మంట పడుకున్నప్పుడు కానీ, వంగినప్పుడు కానీ ఎక్కువవుతుంది. ఇది గర్భవతి మహిళలలో కూడా సాధారణంగా వస్తూంటుంది. ఇది ఆహారాన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడంవలన, లేదా కొన్ని మసాలాలు, అధిక క్రొవ్వు శాతం లేదా అధిక ఆమ్ల శాతం కల ప్రత్యేక ఆహారపదార్థాలను తీసుకోవడంవలన కూడా వస్తుంది. ఒకవేళ చాతీ నొప్పి గుండెల్లో మంటగా నిర్ధారించబడితే అపుడు దానిని నిర్ధారించుకోవడం కోసం మరి కొన్ని పరీక్షలకు వెళ్ళవలసి ఉంటుంది. గుండెల్లో మంట లేదా చాతీ నొప్పి తిన్నా లేదా త్రాగిన తరువాత మింగడానికి ఇబ్బంది పడుతూవుంటే ఇది ఆహార గొట్టపు అసౌకర్యాన్ని సూచిస్తుంది. పైరోసిస్ లేదా ఆమ్ల అజీర్ణం గా పిలువబడే గుండెలో మంట అనేది గుండెలో, ఛాతి ఎముకకి సరిగ్గా వెనుక లేదా ఎపిగాస్ట్రియంలో మండే అనుభూతి వంటిది. ఈ నొప్పి తరచుగా ఛాతిలో మొదలయి మెడ, గొంతు, లేదా దవడ వైపుకి ప్రాకుతుంది. గుండెల్లో మంట సాధారణంగా గ్యాస్ట్రిక్ ఆమ్ల చర్యలతో కలిసి ఉంటుంది, ఇది గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ వ్యాధి ప్రధాన లక్షణం. అలాగే ఇది ఇషేమిక్ గుండె జబ్బు యొక్క లక్షణం కూడా, అందుకే చివరకు చెప్పాలంటే గుండెల్లో మంట ఒక్కొక్కపుడు ప్రాథమికంగా తప్పుడు వ్యాధి నిర్ధారణకి కూడా దారితీస్తుంది. ఛాతీలో మంట పుడితే ఇది గుండెనొప్పి కావచ్చుననే సందేహాలతో సతమతమయ్యే వారూ ఎక్కువగానే ఉన్నారు. ఈ రెంటికీ తేడా తెలియక గాభరాతో ఇసిజి చేయించుకునే వారూ ఉన్నారు. ఈ బిజీలైఫ్‌లో ఒత్తిడి చాలా ఉంటోంది. దీనివల్ల వచ్చేదే ఛాతీలో మంట, గ్యాస్ట్రిక్ మరియు జీర్ణ వ్యవస్థ స్తంభింపచేస్తుంది. దీనికి సంబంధించి పూర్తిగా తెలిస్తే తగ్గించుకోవడం పెద్ద సమస్య కాదు. దీనికోసం కంగారుపడి డాక్టరు దగ్గరకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఇంట్లోనే అందుబాటులో ఉండే వస్తువులతోనే ఛాతిలో మంటను తగ్గించుకోవచ్చు. ఉదాహరణకు కొబ్బరి నీళ్ళు ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరానికి ఉత్తేజాన్ని ఇస్తుంది. గుండె మంటను తగ్గిస్తుంది. జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. సాధారణంగా ఈ సమస్యలను నివారించడానికి బొప్పాయి, అరటి, అలోవెరా జ్యూస్, మరియు కొన్ని ఆర్గాన్స్ బాగా సహాయం చేస్తాయి. అలాగే క్యాల్షియం రిచ్ ఫుడ్స్ కూడా హార్ట్ బర్న్ తగ్గిస్తాయి. మరి హార్ట్ బర్నింగ్ ను తగ్గించే మరికొన్ని ఆహారాలను ఉపయోగించి చూడండి. అప్పటికీ తగ్గకపోతే డాక్టరును సంప్రదించండి.



**ఆరెంజ్**: మీరు తినేటటువంటి ఆహారంలో విటమిన్ సి అధికంగా ఉండేలా చూసుకోవాలి. అందుకు ఆరెంజ్, ఆపిల్స్, ద్రాక్ష, ఆప్రికాట్, లెమన్, రాస్ బెర్రీ మరియు స్ట్రాబెర్రీ అధికంగా తీసుకోవాలి. ఇవి హార్ట్ బర్నింగ్ ను తగ్గిస్తాయి. ఆరెంజ్ లో అసిటిక్ ఆమ్లం అధికంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. దాంతో ఛాతీలో మంటను తగ్గిస్తుంది.



**సీఫుడ్స్**: సీఫుడ్స్ ముఖ్యంగా చేపల్లో టోరిన్ అధికంగా ఉండి గ్యాస్ట్రిక్ ఆమ్లాన్ని తగ్గిస్తుంది.



***సోంపు గింజలు:*** కప్పు నీటిలో సోంపుగింజలు వేసి ఉడికించి రాత్రంతా వాటిని అలాగే ఉంచి, తెల్లవారి గింజలను వడకట్టి ముఖం కడుక్కున్న వెంటనే ఆ నీటిని తేనెతో కలిపి తీసుకోవాలి. ఎసిడిటీని తగ్గించుకోవడానికి ఈ చిట్కా చాలా బాగా పనిచేస్తుంది.



**బెల్లం:** భోజనం చేసిన వెంటనే చిన్న బెల్లం ముక్కను బుగ్గలో ఉంచుకొని నెమ్మదిగా ఆ రసాన్ని మింగాలి. కడుపులో ఎసిడిటీని తగ్గించడానికి ఇది దోహదం చేస్తుంది.




**అలోవెరా జ్యూస్:** చాల పరిశోధనల ప్రకారం, గ్యాస్ట్రిక్ ఆమ్లం ఏర్పడటానికి కారణం అయ్యే బ్యాక్టీరియాను నాశనం చేయడానికి అలోవెరా బాగా సహాయపడుతుంది.

అలో వెరాలో విటమిన్ ఎ, బి1, బి2, బి3, సి మరియు ఇ వంటి విటమిన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది గుండెల్లో మంటను తగ్గిస్తుంది.



**లికోరైస్:** ఈ మూలికలో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వల్ల ఇది గుండెలో మంటను తగ్గించే సమర్థ వంతమైన మందుగా పనిచే స్తుంది. లికోరైస్ కొలెస్ట్రాల్ తిరిగి ఏర్పడటాన్ని నిరోధిస్తుంది. గాస్ట్రిక్ ఆమ్లం ఏర్పడకుండా నివారిస్తుంది.

## హార్మోనుల అసమతుల్యతను
# గుర్తించడం ఎలా...?



ప్రస్తుత కాలంలో హార్మోనల్ ఇంబ్యాలెన్స్ అనేది సర్వ సాధారణంగా మారింది. అందుకు ముఖ్య కారణం ఒత్తిడితో కూడిన జీవన శైలి మరియు తీసుకొనే అనారోగ్యకరమైన ఆహారం. దాంతో శరీరంలో హార్మోనల్ అసమతుల్యత ఏర్పడి అనేక సమస్యలకు దారి తీస్తుంది. అయితే హార్మోనుల అసమతుల్యత వల్ల పురుషుల కంటే స్త్రీలకే ఎక్కువ సమస్యల ఎవురౌతుంటాయి. ముఖ్యంగా మనిషి జీవించడానికి శ్వాస ఎంత అవసరమో ఆరోగ్యంగా ఉండడానికి హార్మోనులు కూడా అంతే ముఖ్యం. గర్భాశయంలో పిండంగా ఏర్పడినప్పటి నుంచి మనిషి జీవించి ఉన్నంత వరకు శరీరం మీద హార్మోన్ల ప్రభావం ఉంటుంది. ఈ హార్మోన్‌లు ఎక్సోక్రైన్, ఎండోక్రైన్ అని రెండు రకాలు. ఎక్సోక్రైన్ గ్రంథులు విడుదల చేసే స్రావాలు నాళాల ద్వారా ప్రవిస్తాయి. ఎండ్రోక్రైన్ గ్రంథులకు నాళాలు ఉండవు, వీటి నుంచి వెలువడిన హార్లోన్లు రక్తంలో కలసి శరీరమంతా వ్యాపిస్తాయి. ఎక్సోక్రైన్ గ్రంథులకు ఉదాహరణలుగా స్వేదగ్రంథులు, కాలేయాన్ని చెప్పవచ్చు. కాలేయం, క్లోమం జీర్ణరసాలను ఉత్పత్తి చేస్తాయి. పిట్యూటరీ గ్రంథి, థైరాయిడ్ గ్రంథి, పారాథైరాయిడ్, ఎడ్రినల్ గ్రంథులు ఎండోక్రైన్ గ్రంథులకు ఉదాహరణలు. మగవారిలో వృషణాలు, స్త్రీలలో అండాశయాలు కూడా ఎండోక్రైన్ గ్రంథులకు ఉదాహరణలు. హార్మోనులు తగినంత విడుదల కావాలి. అవసరానికి మించి విడుదలైనా, తక్కువగా విడుదలైనా దుష్పరిణామాలు కలుగుతాయి. హార్మోన్ల విధులు: హార్మోన్లు మానసిక శారీరక ఎదుగుదలకు ఉపయోగపడతాయి జీవప్రక్రియ, శరీర నియంత్రణ, సంతానోత్పత్తి, వయసుకు తగిన మార్పులు, శారీరక విధులు ఆలోచన, ఆవేశం, సెక్స్ హార్మోన్‌ల వల్లనే కలుగుతాయి శరీరంలో గ్లూకోజ్ నియంత్రణ ఇన్సులిన్ పాత్ర హార్మోనుల అసమతుల్యత వల్ల ఏర్పడే సమస్యలు: థైరాయిడ్‌లోపం కారణంగా పిల్లల్లో మతిమరుపు, బరువు పెరగడం, జుట్టురాలడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనిని హైపోథైరాయిడిజమ్ అంటారు. ఆడపిల్లల్లో నెలసరి సమస్యలు, మొటిమలు, ఎదుగుదలలోపం, అతి బరువు, అవాంఛిత రోమాలు వంటి లక్షణాలు ఉంటాయి. మగపిల్లల్లో మొటిమలు, ఛాతీ ఎక్కువగా ఉండడం, జుట్టురాలడం, మీసాలు, గడ్డాలు రావడంలో లోపాలు హార్మోన్‌ల వల్ల వచ్చే సమస్యలే. అలాగే గ్రోత్ హార్మోన్ ఎక్కువ తక్కువలు కూడా పొడవు పెరగడం మీద ప్రభావం చూపిస్తాయి. నిదానంగా పెరగడాన్ని డ్వార్ఫిజమ్, వయసుకు మించి పెరగడాన్ని జైగాంటిజమ్ అంటారు.

మహిళల్లో సంతానసాఫల్య సమస్యలు, బరువు పెరగడం, అవాంఛితరోమాలు, అండాశయంలో తిత్తులు, హైపర్‌థైరాయిడ్, కుషింగ్ వ్యాధి, మెనోపాజ్ దశలో సమస్యలు, మగవారిలో వీర్యకణాలు తక్కువగా ఉండడం, సెక్స్ సమస్యలు వంటివన్నీ హార్మోన్ తేడాల వల్ల వచ్చే సమస్యలు. ఈ విధంగా హార్మోన్‌లు పుట్టినప్పటి నుంచి చివరివరకు మానవశరీరంలో అమోఘమైన పాత్రను పోషిస్తాయి. మరి మనలో హార్మోనుల ఎక్కువ తక్కువ (హార్మోనుల అసమతుల్యత)ఉందనే తెలుసుకోవడానికి కొన్ని లక్షణాలు క్రింది విధంగా...

**వేడిగా ఆవిర్లు** : సడెన్ గా మీ శరీరం నుండి లేదా చెవుల ద్వారా వేడి గాలులు వస్తున్నట్లు అనిపిస్తుంది. ఈ లక్షణం మీరు మోనోపాజ్ దశ చేరుకోబోతున్నట్లు కూడా తెలిపే లక్షణమే. హార్మోనుల అసమతుల్యత వల్ల కూడా మీలో ఈ సమస్య ఎదురు కావచ్చు. **సడెన్‌గా బరువు పెరగడం**: మీరు రెగ్యులర్ గా వ్యాయామం చేయకపోయినా.. సరిగా భోజనం చేయకపోయినా..కూడా మీరు బరువు పెరుగుతుంటారు. ఇది కూడా హార్మోణుల అసమతుల్యత వల్లే అని గ్రహించాలి.

**రుతుక్రమంలో తేడాలు** : ఫీమేల్ హార్మోనుల వల్లే స్త్రీలో ప్రతి నెలా రుతుక్రమం వస్తుంటుంది. కాబట్టి శరీరంలో ఏదైనా హార్మోనుల అసమతుల్యత వల్ల రుతుక్రమంలో కూడా తేడాలు ఏర్పడుతాయి. రుతక్రమం చాలా ఆలస్యంగా రావడం లేదా లేదా



అనుకున్న డేట్ కంటే ముందుగా అయిపోవడం జరుగుతుంది.

**చెమటలు** : హార్మోనుల తేడా వల్ల మీలో అధిక చెమటలు..వేడి కలగడానికి కారణం అవుతుంది.

హార్మోనులు మార్పు చెందడం వల్ల మీరు అధిక చెమటలు మరియు అలసటకు కారణం అవుతుంది.

**చీకాకు**: మహిళలు మరియు వారి మానసిక ఆందోళన మీద చాలా జోకులే ఉన్నాయి. అయితే , అవి తమాషా కాదు డిప్రెషన్ మరియు శరీరంలో ఉష్ణోగ్రతలో మార్పులు ఇవన్నీ చాలా సాధారణంగా ఏర్పడుతుంటాయి. అందుకు కారణం హార్మోనల్ ఇన్ బ్యాలెన్స్

**లైంగిక జీవితం మీద అనాసక్తత**: మీరు ఎప్పుడైతే వేడి ఆవిర్లకు గురిఅవుతున్నారో మరియు మీరు ఎటువంటి కారణం లేకుండా విసుగు చెందుతున్నా..ఖచ్చితంగా మీ లైంగిక జీవితం మీద ప్రభావం చూపుతుంది.

**సంతాన లోపం:** సంతానం కలగకపోవడం. కొంత కాలంగా గర్భధారణకోసం ప్రయత్నం చేస్తున్నా సంతాన కలగకపోవడం, అప్పుడు మీరు ఖచ్చితంగా హార్మోనల్ టెస్ట్ చేయించుకోవడం దానికి తగ్గవిధంగా డైయట్ ను ఫాలో అవడం చాలా అవసరం.

**జుట్టు ఊడిపోవడం:** హార్మోనుల వల్ల హెయిర్ గ్రోత్ ఉంటుంది . మీకు హై హార్మోనల్ స్థాయిలు ఉన్నప్పుడు, మీ హెయిర్ గ్రోత్ చాలా వేగవంతంగా..మందగా పొడవుగా పెరుగుతాయి. అయితే హార్మోనుల అసమతుల్యత వల్ల మీ జుట్టు చాలా వరకూ నష్టపోవాల్సి ఉంటుంది.

**తల దిమ్మగా ఉండటం:** హార్మోనులు మీ శరీరంలో ప్రతి అవయవానికి చేరే రక్తంలో మిలితమై ఉంటుంది కాబట్టి, హార్మోనులు మీ శరీరంలో ప్రతి భాగం ప్రభావితం అవుతుంది. హార్మోనులు అసమతుల్యత వల్ల మీ చురుకైన మెమరీ విఫలమైతే మీరు మతిమరుపుకు దారితీస్తుంది.

# సీఓపిడి తో జాగ్రత

## ఆస్థమా, అలర్జీ, బ్రాంకైటిస్

మనం ప్రతి రోజు తినే ఆహారం, తాగేనీరు కాదు పీల్చే గాలి కూడా పరిశ్రుభంగా ఉండాలి. లేకపోతే ఊపిరితిత్తులు దెబ్బతిని అది క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మోనరి డిసీజ్(సీఓపిడి), ఆస్థమా, అలర్జీ, బ్రారైకైటిస్ వంటి వ్యాధులకు దారితీయవచ్చు. సీఓపిడి ఇది హఠాత్తుగా వచ్చేది కాదు. కొన్ని ఏళ్ళపాటు చాపకింద నీరులా వ్యాధి కొనసాగుతూ ఒక స్థాయికి వచ్చే సరికి మనిషిని కంగదీస్తుంది.

సఓపిడి బాధితుల్లో 70శాతం మంది సిగరెట్లు తాగేవారే కావడం గమనార్హం. ఇతరు లు వదిలే సిగరెట్ పొగవల్ల సీఓపిడి 130శాతం పెరుగుతోందని తేలింది. క్యాబేజీ, గోబిపువ్వు, బ్రకోలీ వంటి కూర గాయల్లో ఐసోదియోనయనేట్లు అధికంగా ఉంటాయి. ఇవి పొగవల్ల ఊపిరితిత్తులు దెబ్బతినకుండా అడ్డుకుంటాయి

అప్పుడు చేయడానికి యేమి ఉండదు. దీనికి ప్రధాన కారణం ధూమపానమే. సిగరెట్ తాగినా, చుట్టతాగినా, బీడీలు ఇవన్నీ సీఓపిడి వ్యాధిని కలిగించేవే. ఇది పురుషుల్లోనే కాదు స్త్రీలలో కూడా కనిపిస్తుంది. స్త్రీలలో పంజాబ్, కాశ్మీర్ వంటి చలి ప్రదేశాలలో కనిపిస్తోంది. ఆస్తమా కూడా ఊపిరితిత్తుల సంబంధ వ్యాధే కాని ఇది ఆయా సీజన్లలో వస్తుంది, పోతుంది. సీఓపిడి అలా కాదు వచ్చిందంటే పోదు. పైగా క్రమేపి ముదురుతూ ఉంటుంది. దీని వల్ల ఆయాసంతో పాటు జ్వరం, కళ్ళె సమస్యలు ఉంటాయి. కొందరు ఎంత తిన్నా బరువు తగ్గుతుంటారు.

**లక్షణాలు.....** సీఓపిడి లక్షణాలు మొదట ఎక్కువగా దగ్గుతూ ఉండటం, ఒక్కోసారి దగ్గులో శ్లేష్మం కూడా రావచ్చు. కాస్త గట్టిగా పనిచేస్తే, త్వరగా నడిస్తే తగ్గినట్లు అనిపించవచ్చు.

ఇంకాస్త ముందిరితే శారీరక పనుల్లో కష్టం అనిపించడం, జలుబు, ఛాతి ఇన్‌ఫెక్షన్‌ల నుంచి ఆలస్యంగా కోలుకోవడం, విపరీతమైనప్పుడు మెట్లు ఎక్కలేని పరిస్థితి, గదిలో ఓ మూల నుంచి మరో మూలకు నడవలేని పరిస్థితి, చివరకు విశ్రాంతి తీసుకున్నా అలసిపోతుంటారు.

**కారణాలు.....** ఈ వ్యాధి ఎక్కువగా ధూమపానం చేసే వారిలో ఎక్కువ. పరోక్ష ధూమపానం వల్ల క్రానిక్ బ్రాంకైటిస్ లక్షణాలు కనిపిస్తాయి. వాతావరణ కాలుష్యం, వత్తులు (వడ్రంగులు, మైనింగ్‌లో పనిచేసేవారు, రోడ్లు శుభ్రంచేసేవారిలో) గ్రామీణ ప్రాంతాల్లో కట్టెల పొయ్యిలు వాడే స్త్రీలు, నగరాల్లో వాహనాల నుంచి వెలువడే కాలుష్యకారకాలు పీల్చడం కూడా రిస్కే. వీటితో పాటు కొంతమందిలో వంశపారంపర్యంగా కూడా సీఓపిడి రావచ్చు.

# చిత్రభాను

## చిరంజీవిని మెగాస్టార్‌గా మార్చిన సినిమా..








రాంచరణ్ చేతుల మీదుగా పునాదిరాళ్లు.. %ూశీర్‌వంట దీఎ: =ఖయిఖఝఎబ ఖజూఙ్ఖ్వన: ాబఅఙ్ఖఎ, చీశీజవఎఎవతీ 26, 2017, 11:22 శిఞూరి ాబఎంఙతీఅఎవ్ శీ ఖీఅశ్రీఎఅఎమ్ఖ్ ఎవశ్రీబస్త్రబ% మంచి బ్యాక్‌గ్రౌండ్ లేకపోతే సినిమా పరిశ్రమలో రాణించాలంటే చాలా కష్టం. అదీ నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, సూపర్ స్టార్ క ృష?, శోభన్ బాబు, క ృష?ంరాజు లాంటి దిగ్గజాలు రాజ్యమేలుతున్న రోజుల్లో హీరోగా నిలదొక్కుకోవాలంటే ఇక మరీ కష్టం. అలాంటి రోజుల్లో శివశంకర వరప్రసాద్‌గా సినిమా రంగంలోకి అడుగుపెట్టి చిరంజీవిగా విశ్వరూపం చూపాడు. అంచెలంచెలుగా ఎదిగి సినిమా ప్రేక్షకుల్లో హ ృదయాల్లో మెగాస్టార్‌గా మారాడు. చిరంజీవి కెరీర్‌లో అదుతేమైన సినిమాల గురించి తెలిపే విధంగా పునాదిరాళ్లు పుస్తకం పాఠకుల ముందుకు వచ్చింది. 1978లో పునాదిరాళ్లతో మొదలైన చిరంజీవి మహాప్రస్థానం ఖైదీ నంబర్ 150 వరకు నిరాటకంగా సాగింది. నాలుగు దశాబ్దాల కెరీర్‌లో చిన్న చిన్న తడబాట్లు తప్ప ఆయనకు ఎదురేలేకుండా పోయింది. బాలచందర్ ప్రశంస డాన్యులు, ఫైట్లు, యాక్టింగ్‌తోపాటు అన్ని విభాగాలపై తన ప్రభావం చూపుతూ ప్రేక్షకులు, సినీ విమర్శకులు, సహ నటుల మనసు దోచుకొన్నాడు. నటనలో చిరంజీవి పరిణతి చూసి ప్రముఖ దర్శకుడు, బహుముఖ ప్రజ్ఞశాలి బాలచందర్ ముచ్చటపడిపోయారు. ఓ సందర్భంలో చిరంజీవిలో ఓ కమల్ హాసన్, రజనీకాంత్ దాగి ఉన్నారు అనే కామెంట్ చేయడం మెగాస్టార్ ప్రతిభకు అద్దం పట్టింది. %ూంం ఎఎ ×చీజ% చిరంజీవి కెరీర్‌కు పునాది చెన్నై ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ నుంచి శిక్షణ పొందిన తర్వాత 1978లో చిరంజీవి నటించిన తొలి సినిమా ''పునాది రాళ్లు'. చిత్రంతోనే సినీరంగంలోకి కాలు మోపాడు. అయితే ప్రాణం ఖరీదు చిత్రం మొదలు విడుదలైనా పునాదిరాళ్లు చిత్రమే చిరంజీవికి కెరీర్‌కు పునాది వేసింది. సావిత్రితో కలిసి చిరంజీవి పునాదిరాళ్లు సినిమా టైటిల్ చిరంజీవి కెరీర్‌కు పరిపూర?తను ఇచ్చింది. ఈ చిత్రంలో మహానటి సావిత్రితో చిరంజీవి కలిసి నటించారు. ఈ చిత్రంలో గోకిన రామారావు, ఆలీ, రోజా రమణి, నరసింహారాజు, కవిత తదితరులు నటించారు. ఈ చిత్రంలో నటించిన గోకిన రామారావును నంది అవార్డు వరించింది. అబ్దుల్ ఖాదిర్ నిర్మాతగా వహించిన చిత్రానికి పీఎస్ నివాస్ దర్శకత్వం వహించగా, జే ప్రేమ్ జీ సంగీతం అందించారు. పునాదిరాళ్లు టైటిల్‌తో పుస్తకం అలాంటి ప్రత్యేకతలు, విశిష్టత ఉన్న పునాది రాళ్లు చిత్రంపై, మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లోని కీలక సంఘటనలకు పుస్తకం కల్పించారు రచయిత గౌతమ్ రావూరి. పునాదిరాళ్లు పేరుతో వచ్చిన ఈ పుస్తకాన్ని మెగా పవన్ స్టార్ రాంచరణ్ విడుదల చేశారు. చిరంజీవి 40 చిత్రాలతో తొలి ఎడిషన్‌గా పాఠకుల ముందుకు వచ్చిన ఈ పుస్తకంలో చిరంజీవి నటించిన 40 చిత్రాలకు సంబంధించిన కీలక సమాచారాన్ని పొందుపరిచారు గౌతమ్ రావూరి. ఈ పుస్తకాన్ని రాంచరణ్ ఆవిష్కరించి స్వయంగా సంతకం చేసి కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు అందజేశారు. రచయితగా గౌతమ్ రావూరి చిరంజీవి నట జీవితంలో ప్రేక్షకులకు, అభిమానులకు తెలియని పలు అంశాలను రచయిత గౌతమ్ ప్రస్తావించారు. 40 ఏళ్ల చిరంజీవి నట ప్రస్థానాన్ని పురస్కరించుకొని ఈ పుస్తకాన్ని రచించినట్టు ఆయన తెలిపారు. దీనికి రెండో ఎడిషన్‌ను కూడా తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు.

## బాద్షాకు సీరియస్ వార్నింగ్



బాలీవుడ్ అగ్రహీరోలు సల్మాన్ ఖాన్, షారుఖ్ ఖాన్, అమీర్ ఖాన్‌లపై వివాదాస్పద సినీ క్రిటిక్ కమల్ ఆర్ ఖాన్ విరుచుకుపడ్డారు. తన ట్విటర్ అకౌంట్ సస్పెన్షన్‌కు వారే కారణమని ఆయన నిప్పులు చెరిగారు. తాజాగా కొత్త ట్విట్టర్ అకౌంట్‌తో మరోసారి కమల్ ఖాన్ ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో ముగ్గురు అగ్రహీరోలే కారణమని ట్వీట్ చేశారు. నా ట్విట్టర్ అకౌంట్ తొలగింపునకు షారుక్, అమీర్, సల్మాన్ ఖాన్ కారణం. నా అకౌంట్‌ను సస్పెండ్ చేయడం వల్ల నన్ను ఆపలేరు. చెత్త సినిమాల చూసే దుస్థితి నుంచి ప్రేక్షకులను కాపాడటానికి నేను సినిమాలు రాస్తూనే ఉంటాను. నన్ను అడ్డుకోవడానికి బదులు వారు మంచి సినిమాలు తీసే విషయంపై ద ృష్టి పెట్టాలి అని కమల్ ఆర్ ఖాన్ ట్వీట్ చేశారు. బాలీవుడ్ బాద్షా షారుక్ ఖాన్‌పై కమల్ ఆర్ ఖాన్ మండిపడ్డారు. వచ్చే రెండేళ్లలో చెత్త సినీ క్రిటిక్స్‌ను ఫినిష్ చేస్తాను అని ఓ టాప్ డైరెక్టర్‌తో షారుఖ్ అన్నట్టు వచ్చిన వార్తపై కమల్ ఖాన్ తీవ్రంగా స్పందించారు. థ్యాంక్యూ షారుక్. వచ్చే రెండేళ్లలో క్రిటిక్స్ లేకుండా పోతారో.. లేక నీకు నీవు ఫినిష్ అవుతావో తేల్చుకొందాం అని కమల్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. తన ట్విట్టర్ అకౌంట్‌ను పాకిస్థాన్ ప్రభుత్వం బ్లాక్ చేసింది అని ట్విట్టర్ చెప్పిన విషయంపై కూడా కమల్ ఖాన్ స్పందించారు. నా ట్విట్టర్ అకౌంట్‌ను బ్యాన్ చేసినందుకు పాకిస్థాన్ ప్రభుత్వానికి నా థ్యాంక్స్. మీ ప్రభుత్వం హిట్లర్‌ను తలపిస్తున్నది. ఎప్పుడో ఒకరోజు మిమ్మల్ని భారత ప్రభుత్వం నిషేధిస్తుంది. వేచి చూడండి అని కమల్ ఖాన్ ట్వీట్ చేశారు. అక్టోబర్ 18వ తేదీన క్రిటిక్ కమల్ ఆర్ ఖాన్ ట్విట్టర్ అకౌంట్ హ్యాకింగ్‌కు గురైంది. అమీర్ ఖాన్ నటించిన సీక్రెట్ సూపర్‌స్టార్ సినిమా క్లైమాక్స్ గురించి కమల్ తన ట్విట్టర్లో తెలుపగానే అకౌంట్ హ్యాకింగ్ గురైంది. గతంలో కూడా అలియాభట్, బిపాసా బసు, ఇతర నటీనటులపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి.



న్యూస్ రీడర్‌గా కెరీర్ ప్రారంభించిన అనసూయ అంచెలంచెలుగా ఎదుగుతూ యాంకర్‌గా, సినీ నటిగా బ్రహ్మాండంగా రాణిస్తున్నారు. ఎప్పుడు సమయం దొరికితే అప్పుడు ఫేస్‌బుక్‌లో లైవ్ కనిపిస్తూ అభిమానులకు చేరువ కావడానికి ప్రయత్నిస్తుంటారు. ఆ క్రమంలోనే శనివారం అనసూయ ఫేస్‌బుక్‌లో లైవ్‌లోకి వచ్చి నెటిజన్లకు షాక్ ఇచ్చారు. కొన్ని రోజులుగా 'సచ్చిందిరా గొర్రె' చిత్ర షూటింగ్ నిమిత్తం నైట్ షూటింగ్‌లో ఉండటం వల్లే, ఫేస్‌బుక్ లైవ్‌లోకి రాలేకపోయానని అనసూయ చెప్పారు. అయితే నెటిజన్లు అడిగిన సమాధానం చెబుతూ జబర్దస్త్ కార్యక్రమంపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. అంతే కాకుండా కొందరు అడిగిన పిచ్చి ప్రశ్నలకు ఆమె అసహనాన్ని వ్యక్తం చేశారు. . మీరే చూడండి..

వినోదరంగంలో జబర్ధస్త్ కామెడీ షో చరిత్ర స ృష్టించింది అని ఒప్పుకొని తీరాల్సిందే. తెలుగులోనే కాదు.. దక్షిణాది రాష్ట్రాల్లో కూడా జబర్దస్త్‌కు ఫాలోవర్స్ ఉన్నారు. దేశవ్యాప్తంగా తెలుగు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ చూరగొంటున్నది. నేను. ఒక షో.. సింగిల్ సీజన్‌లో ఇంతగా ఆదరణ దక్కించుకోవడమనేది గతంలో ఎన్నడూ జరగలేదు. తెలుగు టెలివిజన్ రంగాన్ని, ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీని టాప్ లెవల్‌లో నిలబెట్టిన ఘనత జబర్ధస్త్‌ది. సినిమా రంగంలో బాహుబలి ఎలానో టెలివిజన్ రంగంలో జబర్ధస్త్ కూడా అంతే. అలాంటి విజన్‌ని ఇందులో చూస్తున్నాం. ఈ కామెడీ షోను ప్రేక్షకులకు నచ్చే విధంగా రూపొందించేందుకు మేం చాలా కష్టపడుతున్నాం. ఈ కార్యక్రమానికి న్యాయనిరే?తలుగా వ్యవహరిస్తున్న రోజా, నాగబాబు, ఇతర టీమ్ మెంబర్స్ ఎంతో కష్టపడుతున్నారు. చాలా మంది ఎంతో హార్డ్‌వర్క్ చేస్తున్నారు.

బహుళ ప్రజాదరణను పొందిన అలాంటి కార్యక్రమంపై మరో విధంగా వ్యాఖ్యలు చేయకూడదు. క్రియేటీవిటీని తొక్కేయవద్దు. ప్రతిదాన్ని భూతద్ధంలో చూస్తూ.. గుమ్మడికాయ దొంగల్లా రియాక్ట్ అవుతున్నారు. మేం ఎలాంటి కార్యక్రమాలు చేసిన మంచి కోరే చేస్తాం. ఏదైనా ఇబ్బంది ఉంటే దానిని మరో రకంగా చూడకూడదు అని ఇటీవల ప్రసారమైన ఎపిసోడ్ గురించి స్పందించారు. 'అతిగా ఆవేశపడే ఆడదానికి .. అతిగా ఆశపడే మగాడికి కలిగే సంతానంని ఆనాథలు అంటారు' అనే డైలాగ్‌తో అనాథల మనోభావాలను దెబ్బతీసాడని.. ఎలాంటి అండ లేని అభాగ్యులపై ఇంత నీచంగా డైలాగ్‌లు చెప్పడం ఏమిటని సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. నా పిల్లల స్నేహితులు ఆంటీ అంటే పలుకుతా కానీ, మీసాలు గడ్డాలు పెట్టుకొని మీరు నాకు అంకుల్‌లా ఉండి ఆంటీ అనడం ఏమిటండి అంటూ మండిపడ్డారు. నేను చాలా మంచి మూడ్‌లో ఉన్నా కాస్త సరదగా సంభాషిద్దాం అంటూ ఫేస్ బుక్ లైవ్‌ను ప్రారంభించారు. రెండో పెళ్లిపై అనసూయ స్పందన చాటింగ్ సందఠరేగా తనని రెండో పెళ్లి చేసుకుంటావా అని ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు అనసూయ తెలివిగా సమాధానం ఇచ్చారు. ఎన్ని జన్మలెత్తినా మా ఆయన్నే పెళ్లి చేసుకుంటాను అని అన్నారు. నెటిజన్ కోరిన కోరికను అనసూయ సున్నితంగా తిరస్కరించారు.

## అనసూయ రెండో పెళ్లి చేసుకో..

## మెహ్రీన్ గోల్డెన్ లెగ్గా?



మెగా మేనల్లుడిగా సినీ పరిశ్రమలోకి ప్రవేశించిన సాయిధరమ్ తేజ్ వరుస విజయాలతో దూసుకెళ్తున్నాడు. మెగా క్రేజ్ అండతోపాటు సొంతంగా ఇమేజ్‌ను సంపాదించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఈ నేపథ్యంలో తాజాగా జవాన్ చిత్రంతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ సందఠరేగా ఓ యూట్యూబ్ ఛానెల్‌తో మాట్లాడుతూ.. తన వ్యక్తిగత, ప్రొఫెషనల్ జీవితానికి సంబంధించిన విషయాలను వెల్లడించారు. జవాన్ కమర్షియల్ అంశాలు ఉండే సినిమానే. సినిమా తీసిన నిర్మాతకు డబ్బులు రావాలంటే కమర్షియల్ ఎలిమెంట్స్ తప్పనిసరి. అందుకే నా చిత్రాలు కమర్షియల్ ఫార్మాట్‌లో ఉంటాయి. శతమానం చేయకపోవడం వెనుక శతమానం భవతి చిత్రం కథ నా దగ్గరికి వచ్చింది నిజమే కాని. నేను రిజెక్ట్ చేసినట్టు వచ్చిన వార్తలు నిజం కాదు. డేట్స్ సమస్య కారణంగానే నేను ఆ సినిమా చేయలేకపోయాను. దిల్ రాజు సంక్రాంతికి రిలీజ్ చేయాలనే ప్లాన్‌లో ఉండటం కారణంగా నేను డేట్స్ అడ్జస్ట్ చేయలేకపోయాను. బ్యాక్‌గ్రౌండ్ ముఖ్యం కాదు.. సినిమా పరిశ్రమలో రాణించాలంటే బ్యాక్‌గ్రౌండ్ అనేది ప్రధానం కాదు. టాలెంట్ ఆధారంగానే ఛాన్సులు వస్తాయి. టాలెంట్ లేకపోతే అవకాశాలు రావడం కష్టం. బ్యాక్‌గ్రౌండ్ కారణంగా అదనంగా మరో ఛాన్స్ వస్తుందేమో. అంతేగానీ, అంతకంటే గొప్ప మేలేమీ ఉండదు. నేను హీరోగా ప్రయత్నించే సమయంలో నాకు కూడా చాలా కష్టాలు ఎదురయ్యాయి. ఆడిషన్స్‌కు వెళ్లాను. కేరింత సినిమాలో ఓ పాత్ర కోసం ఆడిషన్స్‌కు వెళ్లాను. అయితే నా ఆడిషన్ చూసిన తర్వాత నాకు ఆ పాత్ర కరెక్ట్ కాదు అని చెప్పడంతో ఆ సినిమాను వదులుకొన్నాను.

## రిలీజ్‌కు ముందే రికార్డు కనకవర్షం..



టాలీవుడ్‌లో ఒకప్పుడు మినిమమ్ గ్యారెంటీ హీరోగా ఉన్న నేచురల్ స్టార్ నాని ఇప్పుడు స్టార్ హీరో అనే ముద్ర వేసుకొన్నాడు. వరస విజయాలను సొంతం చేసుకొంటూ డబుల్ హ్యాట్రిక్‌కు పరుగులు పెడుతున్నాడు. దర్శకుడు వేణు శ్రీరామ్ దర్శకత్వంలో నాని నటిస్తున్న ఎంసీఏ చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ బిజినెస్ సినీ వర్గాలను ఆశ్చర్యపరిచేలా ఉందంటూ ఓ వార్త మీడియా సర్కిళ్లలో విస్త ృతంగా ప్రచారం అవుతున్నది. అదేమిటంటే.. ఓ మై ఫ్రెండ్ ఫేం వేణు శ్రీరామ్ సెకండ్ వెంచర్ ఎంసీఏ. ఫిదాతో తెలుగు ప్రేక్షకుల హ ృదయాలను కొల్లగొట్టిన సాయిపల్లవి, నాని హీరో హీరోయిన్లు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర బ్యానర్‌పై నిర్మాత దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ సంగీత దర్శకుడు. ఇలాంటి ప్రత్యేకతలు ఉన్న ఈ చిత్రం డిసెంబర్ 21న రిలీజ్‌కు సిద్ధమవుతున్నది. ఇక చిత్రానికి సంబంధించిన బిజినెస్ నాని కెరీర్‌లోనే ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో ఉన్నట్టు తెలుస్తున్నది. ఇప్పటికే ఈ చిత్రం రూ.25 కోట్ల మేర బిజినెస్ చేసినట్టు వినికిడి. ఇంటర్నెట్ యుగంలో సినిమాలకు భారీగానే బిజినెస్ సమకూరుతున్నది. డిజిటల్ రైట్స్ పేరుతో సినిమాకు మంచి వ్యాపారం జరుగుతున్నది.

# కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం



అమరావతి: క్షేత్రస్థాయిలో ఉన్న అధికారి అక్కడి నుంచే ముఖ్యమంత్రితో నేరుగా సంభాషించే అత్యాధునిక వ్యవస్థ అమరావతి సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో అందుబాటులోకి వచ్చింది. ఆర్‌టీజీఎస్ ఏర్పాటు చేసిన ఈ కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. దీనిలో ఆసియాలోనే అతిపెద్ద వీడియో కాన్ఫరెన్స్ మందిరం(బార్కో)ను ఏర్పాటు చేశారు. అత్యాధునిక సాంకేతిక హంగులతో ఏర్పాటుచేసిన దీని ద్వారా అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనే ఇబ్బంది నుంచి ఉపశమనం కలగనుంది. అధికారి సెల్‌ఫోన్ ద్వారా ఏ ప్రాంతంలో ఉన్నా అక్కడి నుంచే నేరుగా ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనవచ్చు. ఈ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి సర్వే లెన్స్ కెమెరాల ద్వారా రాష్ట్రం మొత్తాన్ని ముఖ్యమంత్రి నేరుగా వీక్షించొచ్చు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 5వేల కెమెరాలు ఏర్పాటుచేశారు.

త్వరలో మరో 15వేల కెమెరాలను ఏర్పాటుచేయనున్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు ఇక్కడి నుంచే ఆదేశాలు జారీచేయొచ్చు. అవసరమైతే ఆయా ప్రాంతంలో డ్రోన్ల సాయంతో తాజా పరిస్థితిని తిలకిస్తూ ఆదేశాలిచ్చే వ్యవస్థ ఏర్పాటుచేశారు.

# తొమ్మిదేళ్ల కిందట ఉగ్రదాడితో వణికిపోయిన ముంబై



న్యూఢిల్లీ: సరిగ్గా తొమ్మిదేళ్ల కిందట అంటే 2008 నవంబరు 26 న ముంబై నగరం భయంతో వణికిపోయింది. దేశ ఆర్థిక రాజధాని నగరంపై లష్కరే తొయిబా తీవ్రవాదులు విరుచుకుపడి మారణహోమం సృష్టించారు. పది మంది పాకిస్థాన్ ఉగ్రవాదులు అక్రమంగా నగరంలోకి ప్రవేశించి ఎనిమిది చోట్ల దాడులకు పాల్పడ్డారు. ఛత్రపతి శివాజీ టెర్మినల్, నారీమన్ పాయింట్, తాజ్ హోటల్, మెట్రో సినిమా హాల్, ఒబెరాయ్ ట్రైడెంట్‌లోకి చొరబడి మూడు రోజుల పాటు మారణ కాండను కొనసాగించారు. ఈ ఘటనలో 166 మంది ప్రాణాలు కోల్పోగా, వందలాది మంది గాయపడ్డారు. మరి కొన్ని ప్రాంతాల్లోనూ బాంబు దాడులకు తెగబడ్డారు. సముద్ర మార్గం గుండా పాకిస్థాన్‌కు చెందిన తీవ్రవాదులు 2008 నవంబర్ 26న ముంబైకి చేరుకున్నారు. ఛత్రపతి టెర్మినల్, తాజ్ హోటల్, ఒబెరాయ్ ట్రైడెంట్, లిపోల్డ్ కేఫ్, యూదుల సెంటర్ అయిన నారిమన్ హౌజ్ లపై దాడులు చేశారు. అందులో ఉన్న దేశ విదేశీయులను బంధీలుగా చేసుకున్న ఉగ్రతాండవం చేశారు. లోపలి దాగి ఉన్న ఉగ్రవాదులను మట్టుబెట్టడానికి భారత దళాలకు మూడు రోజులకు పైగా సమయం పట్టింది. పది మంది ఉగ్రవాదుల్లో 9 మంది చనిపోగా.. ప్రాణాలతో పట్టుబడ్డ అజ్మల్ కసబ్‌ను 2012 నవంబరు ఎరవాడ జైలులో ఉరి తీశారు. ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్లో మహారాష్ట్ర ఏటీఎస్ చీఫ్ హేమంత్ కర్కారే తన ప్రాణాలను ఫణంగా పెట్టి, వీరోచితగా పోరాడి అశువులుభాసాడు. నాటి ఆ ఉదంతం యావత్ ప్రపంచాన్ని నివ్వెరపరచింది. అయితే తాజ్ హోటల్‌లో భీతావాహం మూడు రోజులు కొనసాగడానికి ప్రసార మాధ్యమాల అత్యుత్సహం కూడా ప్రధాన కారణమనే విమర్శ వచ్చింది. సైన్యం చేపట్టిన ఆపరేషన్ను ప్రత్యక్ష ప్రసారం చేయడంతో లోపల ఉన్న తీవ్రవాదులు వాటిని టీవీల్లో చూసి, దీనికి అనుగుణంగా వ్యూహాలను మార్చుకునేవారు. వారిని అణచివేయడానికి భద్రతా దళాలు వేసిన పథకాలను తెలివిగా తిప్పికొట్టడానికి వారికి ప్రత్యక్ష ప్రసారాలు ఉపయోగపడ్డాయి. నాటి భయానక దాడికి ముంబై నగరం చిగురుటాకులా వణికిపోయింది. ముంబైలో జరిగిన ఉగ్రదాడికి వ్యూహ రచన పాకిస్థాన్ లోనే జరిగిందని ఆ దేశ మాజీ జాతీయ భద్రతా సలహాదారు మహ్మద్ అలీ దురానీ ధ్రువీకరించారు కూడా. ఈ ఏడాది మార్చిలో ఢిల్లీలో జరిగిన 19వ ఏషియా భద్రతా సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 26/11 దాడులకు పాకిస్థాన్ లో వ్యూహ రచన జరిగింది అని స్పష్టం చేశారు. అయితే ఈ దాడులతో గానీ..దాడులకు పూనుకున్నవారితో గానీ పాకిస్థాన్ ప్రభుత్వం, ఇంటర్ సర్వీస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ)లతో ఏలాంటి సంబంధం లేదని తెలిపారు.

# అందులో మా తప్పేం లేదు: కామినేని



విజయవాడ : గత 28 రోజులుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి హామీ రాకపోవడంతో కడప ఫాతిమా మెడికల్ కాలేజీకి చెందిన ఐదుగురు విద్యార్థులు, ఒక విద్యార్థి తండ్రి గుణదలలోని సెల్ టవర్ ఎక్కడంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ ఆందోళన నేపథ్యంలో ఏపీ వైద్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ స్పందించారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న స్టూడెంట్స్ కు గవర్నమెంట్ కళాశాలలో సీట్లు ఇవ్వడానికి అభ్యంతరం తెలిపిందన్నారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్ధనను సుప్రీంకోర్టు కొట్టివేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఫాతిమా విద్యార్థుల విషయంపై కేంద్ర ప్రభుత్వానికి ఒక రిక్వెస్ట్ లెటర్ రాసినట్లు తెలిపారు. ఫాతిమా కళాశాల విద్యార్థుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తప్పు కాని, ప్రమేయం గాని లేదని.. కాలేజీ యాజమాన్యమే తప్పు చేసిందని మంత్రి కామినేని ఆరోపించారు. ఫాతిమా విద్యార్థుల సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రి జె.పి.నడ్డాతో, కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి ప్రీతిసుధాన్ తో మాట్లాడినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు మంత్రి కామినేని శ్రీనివాస్ ఢిల్లీ వెళ్లనున్నారని సమాచారం. ఫాతిమా మెడికల్ కళాశాల సమస్యలపై ఈ నెల 29,30న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఢిల్లీ వెళ్లే అవకాశం ఉంది. విద్యార్థుల అభ్యర్థన మేరకే వారి సమస్యలపై విద్యార్థుల ముందే ఫాతిమా కళాశాల యాజమాన్యంతో మాట్లాడాం తప్ప, అంతకు మించి యాజమాన్యంతో ఇతర విషయాలు చర్చించలేదని మంత్రి కామినేని చెబుతున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీలపై తమకు నమ్మకం పోయిందని బాధిత విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల ఉపఎన్నిక సమయంలో సీఎం చంద్రబాబు తమకు వేరే కళాశాలల్లో ప్రవేశం కల్పిస్తామని ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదన్నారు. ఈ నేపథ్యంలో ఐదుగురు విద్యార్థులు, ఒక విద్యార్థి తండ్రి తమకు న్యాయం చేయాలని కోరుతూ గుణదలలో సెల్ టవర్ ఎక్కారు.

## అల్లా తర్వాత
# మీరే మా చివరి ఆశ
## మెడికల్ వీసా కోసం సుష్మను వేడుకున్న పాక్ యువకుడు



దిల్లీ : ఆపదలో ఉన్నాం.. ఆదుకోండి అని ఎవరైనా అడిగితే.. వెంటనే స్పందించే హృదయం కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి సుష్మాస్వరాజ్‌ది. ఎంత బిజీగా ఉన్నా ఆపదలో ఉన్నవారికి కావాల్సిన సహాయాన్ని చేసి తన దాతృత్వాన్ని చాటుకుంటారు సుష్మ. అల్లా తర్వాత మీరే మాకు చివరి ఆశ. భారత్‌లో వైద్యం చేయించుకునేందుకు మా బంధువు షాజైబ్ ఇక్బాల్‌కి మెడికల్ వీసా ఇప్పించండి అని పాకిస్థాన్‌కి చెందిన ఓ వ్యక్తి సుష్మకు ట్వీట్ చేశారు. దీంతో ఎప్పటిలాగే కేంద్ర మంత్రి వెంటనే స్పందించారు.

మీ ఆశను వమ్ము కానివ్వం. మీకు వెంటనే వీసా మంజూరు చేస్తాం అని సుష్మ స్పందించారు.

పాక్‌లో కాలేయ మార్పిడి చేయించుకుని తర్వాత తీవ్ర అనారోగ్యానికి గురైన సాజిదా అనే మహిళ భారత్‌లో అత్యవసర వె%ద్యం కోసం మెడికల్ వీసా ఇప్పించాలని కోరగా సుష్మాస్వరాజ్ వెంటనే స్పందించి ఆదుకుంటామని చెప్పారు. అలాగే కిష్వార్ సుల్తానా అనే వ్యక్తికి కూడా నోయిడాలో కాలేయ మార్పిడి చేయించుకోవడానికి మెడికల్ వీసా మంజూరు చేశారు.

# హాంగ్‌కాంగ్ ఓపెన్ ఫైనల్లో మళ్లీ ఓడిన సింధు



న్యూఢిల్లీ: హాంగ్ కాంగ్ ఓపెన్ ఫైనల్లో పీవీ సింధు మరోసారి ఓటమి పాలైంది. గత ఏడాది హాంగ్ కాంగ్ ఓపెన్ ఫైనల్లో చైనీస్ తైపీ ప్లేయర్ తై జు యింగ్ చేతిలో ఓడిన సింధు.. ఈ ఏడాది కూడా ఆమె చేతిలోనే పరాజయం చవి చూసింది. ఆదివారం జరిగిన ఫైనల్లో వరల్డ్ నంబర్ 1 షట్లర్ తై జు యింగ్ చేతిలో 18-21, 17-21 తేడాతో వరుస గేముల్లో సింధు ఓడింది. తొలి గేమ్ నుంచే ఆధిక్యం కనబర్చిన తై జు సింధుపై ఆధిపత్యం చెలాయించింది. మొదటి గేమ్‌లో వరుసగా నాలుగు పాయింట్లు సాధించిన సింధు 18-18తో సమం చేసినప్పటికీ.. తర్వాత పుంజుకోలేకపోయింది. దీంతో 18-21 తేడాతో తొలి గేమ్‌ను కోల్పోయింది. రెండో గేమ్‌లోనూ సింధు పోరాడినప్పటికీ.. నిరాశే ఎదురుదైంది. రెండో గేమ్‌లో ఓ దశలో సింధు 11-9తో ఆధిక్యం కనబర్చింది. కానీ పుంజుకున్న చైనీస్ తైపీ ప్లేయర్ 21-17 తేడాతో సింధుపై గెలుపొందింది. సెమీఫైనల్లో తనకంటే మెరుగైన రికార్డు ఉన్న రచనోక్‌పై గెలిచిన సింధు.. ఫైనల్లోనూ గెలుపొందితే హాంగ్ కాంగ్ ఓపెన్ నెగ్గిన మూడో భారత షట్లర్‌గా నిలిచేది. ఇప్పటి వరకూ ప్రకాశ్ పదుకొనే, సైనా నెహ్వాల్ మాత్రమే హాంగ్ కాంగ్ ఓపెన్ గెలిచారు. వరుసగా రెండోసారి ఫైనల్ చేరినప్పటికీ.. సింధు టైటిల్‌ను మాత్రం నెగ్గలేకపోయింది.

# విరాట్ కోహ్లి డబుల్ సెంచరీ..
## టెస్టుల్లో ఐదో ద్విశతకం



*సాధించగా.. తాజా ద్విశతకంతో కోహ్లి విండీస్ దిగ్గజం సరసన చేరాడు. గత ఏడాది మూడు ద్విశతకాలు సాధించిన కోహ్లి.. ఈ ఏడాది రెండో డబుల్ సెంచరీని తన ఖాతాలో వేసుకున్నాడు. ఫిబ్రవరిలో హైదరాబాద్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టులో కోహ్లి ద్విశతకం సాధించిన సంగతి తెలిసిందే. శ్రీలంకపై డబుల్ సెంచరీ సాధించడం ద్వారా భారత్ తరపున అత్యధిక డబుల సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ రెండోస్థానానికి చేరుకున్నాడు. వీరేంద్ర సెహ్వాగ్, సచిన్ టెండుల్కర్ ఆరు ద్విశతకాల చొప్పున సాధించగా.. రాహుల్ ద్రవిడ్ ఐదు డబుల్ సెంచరీలను తన ఖాతాలో వేసుకున్నాడు. 2000లో సరిగ్గా ఇదే రోజు నాగ్‌పూర్‌లో సచిన్ డబుల్ సెంచరీ సాధించడం గమనార్హం. నాగ్‌పూర్ టెస్టులో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఐదో వికెట్‌కు 150+ పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో భారత్ 169 ఓవర్లలో 578 పరుగులు చేసింది. (ఇంకా కొనసాగుతోంది) ఈ స్టేడియంలో ఇదే అత్యధిక స్కోరు కావడం గమనార్హం. 2010లో న్యూజిలాండ్‌పై ధోనీ సేన చేసిన 566/8 రికార్డును కోహ్లి సేన బద్దలుకొట్టింది.*

**భారత్ తరపున టెస్టుల్లో ఎక్కువసార్లు ద్విశతకాలు నమోదు చేసిన వీరులు**

*1.సచిన్ తెందుల్కర్-6 సార్లు*
*2.వీరేంద్ర సెహ్వాగ్-6 సార్లు*
*3.రాహుల్ ద్రవిడ్-5 సార్లు*
*4.విరాట్ కోహ్లి-5 సార్లు*

*కెప్టెన్‌గా ఐదు ద్విశతకాల సాధించిన ఆటగాళ్లు..*

*1.బ్రియాన్ లారా(విండీస్)-5*
*2.విరాట్ కోహ్లి(ఇండియా)-5*

# నవీముంబైలో అగ్నిప్రమాదం..



ముంబై: నవీముంబైలో అగ్నిప్రమాదం సంభవించింది. ఓ టైర్ పరిశ్రమలో నుంచి హఠాత్తుగా మంటలు ఎగిసిపడ్డాయి. మంటల ధాటికి చుట్టుపక్కల ప్రాంతాలకు దట్టమైన పొగలు వ్యాపించాయి. సమాచారమందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఆయుధాల స్మగ్లర్లు అరెస్ట్..



మధ్యప్రదేశ్ : ఆయుధాలను అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను మధ్యప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి 52 పిస్తోళ్లు, 30 మందుగుండ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను విచారిస్తున్నారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com